ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్

మా కలం - సామాన్యుడి బలం

స్వర్ణసాగరం

CELL : 9440352036

WWW.SWARNASAGARAM.COM

PRGI : APTEL/26/A1104

జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

9440352036

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ

సంపుటి : 1, సంచిక : 204

పేజీలు : 8

బుధవారం 14 అక్టోబర్ 2026

వెల : 2-00

నదుల అనుసంధానంతో దక్షిణాది రాష్ట్రాలకు మహాప్రయోజనం

- విజయవాడ ఉత్సవ్ 2.0లో సీఎం చంద్రబాబు నాయుడు
- 2047 నాటికి ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా భారత్
- తొలిసారి విజయవాడకు వచ్చిన తమిళనాడు సీఎం విజయ్
- ఏపీ ప్రజల ఆతిథ్యం, ఆత్మీయ స్వాగతానికి విజయ్ కృతజ్ఞతలు

విజయవాడ, స్వర్ణసాగరం

గోదావరి, కృష్ణా, పెన్నా, కావేరి, తుంగభద్ర నదులను అనుసంధానించడం ద్వారా దక్షిణాది రాష్ట్రాలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా అవతరిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నగరంలోని పున్నమి ఘాట్‌లో నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్ 2.0లో తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ జోసెఫ్‌తో కలిసి మంగళవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ విజయవాడ ఉత్సవ్ 2.0 ఉత్సాహభరితంగా సాగుతోందని, వేడుకలను విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులు, కమిటీ సభ్యులను అభినందించారు. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ తొలిసారిగా విజయవాడకు రావడం సంతోషంగా ఉందన్నారు. తమిళనాడు అభివృద్ధే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చిన విజయ్ రెండేళ్లలోనే ముఖ్యమంత్రి స్థాయికి ఎదగడం విశేషమని పేర్కొన్నారు. యువతలో కనిపిస్తున్న ఉత్సాహం దేశ భవిష్యత్తుపై తనకు అపారమైన విశ్వాసాన్ని కలిగిస్తోందని, యువత తలచుకుంటే ప్రపంచంలో ఏదైనా సాధించగలదని అన్నారు. రాష్ట్రాలు వేర్వేరైనా దేశాభివృద్ధి పట్ల అందరి ఆకాంక్ష ఒక్కటేనని, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, తెలంగాణ, కర్ణాటకతో - మిగతా3లో

2.2 కిలోమీటర్ల నాలుగు లేన్ల రహదారి

- 'వాయుపుత్ర మార్గ్'ను ప్రారంభించిన పవన్‌కల్యాణ్
- బైపాస్ రోడ్డును వర్చువల్‌గా ప్రారంభించిన పవన్‌కల్యాణ్
- "రోడ్డుకు సంబంధించిన విషయం మా దృష్టికి రాగానే, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా రూ.8.91 కోట్ల వ్యయంతో రోడ్డు పనులను చేపట్టాం.

విజయవాడ, స్వర్ణసాగరం

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నెల్లూరు జిల్లాలో రూ. 8.91 కోట్ల వ్యయంతో 2.2 కిలోమీటర్ల మేర నిర్మించిన నాలుగు లైన్ల రహదారిని వర్చువల్ విధానంలో ప్రారంభించి, దానికి 'వాయుపుత్ర మార్గ్' అని నామకరణం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా 'పల్లె పండుగ' కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా వేలాది కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఉప - మిగతా3లో

దేశ ప్రజలంతా మోదీ, ఎన్డీఏ వైపే

- వరుసగా నాలుగోసారీ కాంగ్రెస్ ఓడిపోవడం ఖాయం
- రాష్ట్రాలు, ఉపఎన్నికల్లో కాంగ్రెస్‌కు వరుస ఓటములు తప్పలేదని అమిత్ షా
- గుజరాత్, బెంగాల్, తమిళనాడు, యూపీలో కాంగ్రెస్ దారుణ పరాజయం పొందింది
- ఈ ఓటములకు ఎన్నికల సంఘాన్ని నిందించవద్దు

2

రాష్ట్రంలోని 28 జిల్లా పరిషత్ ఛైర్మన్లకు రిజర్వేషన్లు ఖరారు

2

పంచాయతీరాజ్ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ ఉత్తర్వులు జారీ

దేశ ప్రజలంతా మాతో ఉన్నారు

- జ్ఞానేశ్ రాజీనామా చేసే వరకు నిరసనలు: రాహుల్
- రాహుల్ గాంధీ నివాసంలో 'ఇండీ' కూటమి నేతలు, విద్యార్థి, పౌర సంఘాల ప్రతినిధులకు తేనీటి విందు ఏర్పాటు
- "మేమంతా ఇక్కడ ఏకతాటిపై, ఒక్కటిగా నిలబడి ఉన్నాం
- నేను సోమవారం చెప్పినట్లు సమాంతరంగా నిరసనలు ఏమీ లేవు

3

గ్రీన్‌ఫీల్డ్ హైవేకు గ్రీన్ సిగ్నల్

- ఎల్బీనగర్ - హయత్‌నగర్ డబుల్ డెక్కర్ కారిడార్‌కు ఆమోదం
- కృష్ణా నదిపై ఐకానిక్ కేబుల్ బ్రిడ్జ్ శంకుస్థాపన ప్రతిపాదనకు ఆమోదముద్ర

స్వర్ణసాగరం హైదరాబాద్

రాష్ట్రంలో చేపట్టనున్న కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆమోదం తెలిపారని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు. ఢిల్లీలో తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి కేంద్ర మంత్రి గడ్కరీతో భేటీ అయ్యారు. ఈ భేటీలో ఎల్బీనగర్- హయత్‌నగర్ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్‌కు కేంద్ర మంత్రి ఆమోదం తెలిపారు. అలాగే కృష్ణా నదిపై ఐకానిక్ కేబుల్ బ్రిడ్జ్ శంకుస్థాపన ప్రతిపాదనకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఐకానిక్ బ్రిడ్జ్ నిర్మాణం వల్ల జాతీయ రహదారి 167పై తెలంగాణ నుంచి ఏపీకి అనుసంధానం జరిగి, రవాణా

- మిగతా3లో

శబరిమలలో ఫొటోగ్రఫీ, డ్రోన్లపై బ్యాన్

- రోడ్ల పక్కన వంటపైనా నిషేధం
- శబరిమల మండల-మకరవిళక్కు సీజన్ నేపథ్యంలో కేరళ ప్రభుత్వం కీలక నిర్ణయం
- ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ, డ్రోన్లపై నిషేధంతో పాటు మాంసాహారం, హోటళ్లపైనా ఆంక్షలు విధించింది.
- సన్నిధానంలోని నలంబలం లోపల భక్తులు విచ్చలవిడిగా కెమెరాలు, మొబైల్ ఫోన్లు ఉపయోగించడం వల్ల దర్శనానికి తీవ్ర ఆటంకం

శబరిమలలో ఫొటోగ్రఫీ, డ్రోన్లపై బ్యాన్

శబరిమల మండల–మకరవిళక్కు సీజన్ నేపథ్యంలో కేరళ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. శబరిమల, పరిసర ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేయడంలో భాగంగా పలు కఠినమైన ఆంక్షలు విధిస్తూ పథనంతిట్ట జిల్లా కలెక్టర్ ఎ. నిజాముద్దీన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ, డ్రోన్లపై నిషేధంతో పాటు మాంసాహారం, హోటళ్లపైనా ఆంక్షలు విధించారు.

ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీపై పూర్తి నిషేధం

శబరిమల సన్నిధానం, పంబ, నిలక్కల్ ప్రాంతాల్లో ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీపై జిల్లా కలెక్టర్ పూర్తి నిషేధం విధించారు. సన్నిధానంలోని నలంబలం లోపల భక్తులు విచ్చలవిడిగా కెమెరాలు, మొబైల్ ఫోన్లు ఉపయోగించడం వల్ల దర్శనానికి తీవ్ర ఆటంకం కలుగుతోందని, దీనివల్ల తోపులాటలు జరిగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో తెలిపారు. సంబంధిత అధికారుల నుంచి ముందస్తు అనుమతి పొంది, భద్రతా అధికారిక అవసరాల కోసం చేపట్టే ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీకి ఈ ఆంక్షల నుంచి మినహాయింపు ఉంటుందని తెలిపింది.

డ్రోన్‌ల వినియోగంపై పూర్తి నిషేధం

దీంతో పాటు యాత్రా సీజన్‌లో సన్నిధానం, పంబ, నీలక్కల్ సహా అటవీ ప్రాంతాల్లో అనధికారిక అవసరాల కోసం డ్రోన్‌ల వినియోగంపై పూర్తి నిషేధం విధించింది. జిల్లా పోలీస్ చీఫ్ నుంచి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే అధికారిక అవసరాల కోసం డ్రోన్‌లను ఉపయోగించడానికి భద్రతా సంస్థలకు అనుమతి ఉంటుందని స్పష్టం చేసింది. సన్నిధానం, పంబ, నీలక్కల్ సహా చుట్టుపక్కల అటవీ ప్రాంతాలు అత్యంత సున్నితమైనవి. ఉత్సవ సమయంలో ఈ ప్రాంతాలకు భారీగా భక్తులు తరలివస్తుంటారు. ఇలాంటి ప్రాంతాల్లో అనుమతి లేకుండా డ్రోన్‌లను నడపడం భక్తుల భద్రతకు, గోప్యతకు తీవ్ర ముప్పు కలిగిస్తుంది. అంతేకాకుండా డ్రోన్‌లు భద్రతా వ్యవస్థకు తీవ్ర సవాలుగా మారడంతో పాటు అటవీ ప్రాంతంలోని వన్యప్రాణులకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నాయని అధికారులు తెలిపారు.

యాత్రా మార్గంలో అనధికారికంగా రోడ్డు పక్కన వ్యాపారం చేయకూడదు

ఇంకా నవంబర్ 11 నుంచి 2027 జనవరి 25 వరకు పంబ నుంచి సన్నిధానం వరకు ఉన్న యాత్రా మార్గంలో అనధికారికంగా రోడ్డు పక్కన వ్యాపారం చేయడాన్ని నిషేధించింది. వడసేరికర నుంచి అత్తతోడు వరకు ఉన్న మార్గాల పక్కన పశువులను కట్టేయడం, మేపడాన్ని కూడా కలెక్టర్ నిషేధించారు. అదనంగా యాత్రా సమయంలో లాహ– సన్నిధానం మధ్య నడిచే హోటళ్లలో ఒకేసారి నిల్వ చేయగల గ్యాస్ సిలిండర్ల గరిష్ట సంఖ్యను ఐదుకు పరిమితం చేశారు. ప్రజలు సంచరించే ప్రదేశాల్లో ప్రమాదకరమైన రీతిలో గ్యాస్ సిలిండర్లను నిల్వ చేయడాన్ని నిషేధించింది.

మాంసాహారాన్ని నిల్వ చేయడం, వండటం, అమ్మడంపైనా ఆంక్షలు

ముఖ్యంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి శబరిమలకు వెళ్లే రహదారుల పక్కన, నీలక్కల్ వద్ద, ఇతర పార్కింగ్ స్థలాల్లో నిలిపి ఉంచిన వాహనాల దగ్గర వంట చేయడాన్ని పూర్తిగా నిషేధించింది. ఈ సమయంలో లాహ నుంచి సన్నిధానం వరకు ఉన్న యాత్రా మార్గాల్లో ఉన్న హోటళ్లు మాంసాహారాన్ని నిల్వ చేయడం, వండటం, అమ్మడంపైనా ఆంక్షలు విధించారు.

మండల యాత్రకు విస్తృత ఏర్పాట్లు

మండల యాత్ర ప్రారంభానికి కేవలం కొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో జిల్లా యంత్రాంగం ఈ నిబంధనలను కఠినతరం చేసింది. భక్తులకు ప్రాథమిక సౌకర్యాలు కల్పిస్తూనే, భద్రతా విషయాల్లో ఎటువంటి రాజీ ఉండదని అధికారులు స్పష్టం చేశారు. శబరిమల, దాని పరిసర ప్రాంతాల్లో వివిధ శాఖల సమన్వయంతో విస్తృతమైన ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. పర్యావరణ అనుకూల నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ, సురక్షితమైన యాత్రను సులభతరం చేయడమే జిల్లా యంత్రాంగం యొక్క అంతిమ లక్ష్యమని అధికారులు చెప్పారు.

లద్దాఖ్ భారత్‌లో అంతర్భాగమే

లద్దాఖ్ విషయంపై చైనా చేస్తున్న వాదనలను భారత్ గట్టి బదులిచ్చింది. లద్దాఖ్ భారత్‌లో అంతర్భాగమేనని మరోసారి స్పష్టం చేసింది. చైనా వైపు నుంచి ఎన్ని తిరస్కరణలు వచ్చినా ఈ వాస్తవాన్ని మార్చలేవని గట్టిగా సమాధానం ఇచ్చింది. లద్దాఖ్?లోని 28 వ్యూహాత్మక ప్రాంతాల పేర్లను భారత్ అధికారికంగా ప్రామాణీకరించడంపై చైనా అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఈ దౌత్యపరమైన వివాదం చెలరేగింది. అయితే, చైనా చేసిన వ్యాఖ్యలపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తీవ్రస్థాయిలో స్పందించారు. "కేంద్రపాలిత ప్రాంతమైన లద్దాఖ్‌కు సంబంధించి సర్వే ఆఫ్ ఇండియా అధికారిక మ్యాప్‌లలో చేర్చిన ఈ భౌగోళిక పేర్లను లద్దాఖ్ పరిపాలనా విభాగం, స్థానిక ప్రజలు, వాటాదారులతో సుదీర్ఘంగా సంప్రదింపులు జరిపిన తర్వాతే ఖరారు చేశాం. ఈ ప్రదేశాలను అధికారిక మ్యాప్‌లలో స్పష్టంగా గుర్తించడం వల్ల ప్రజల్లో అవగాహన పెరుగుతుంది. అలాగే, ఆయా ప్రాంతాలను కచ్చితంగా గుర్తించడానికి వీలవుతుంది."

భారత్ తీసుకున్న ఈ చర్య చట్టవిరుద్ధం: చైనా

మరోవైపు, లద్దాఖ్?లోని ప్రదేశాలు, భౌగోళిక లక్షణాలకు ప్రామాణిక పేర్లను కేటాయించాలన్న భారత నిర్ణయాన్ని చైనా తీవ్రంగా వ్యతిరేకించింది. భారత్ ఏకపక్షంగా, చట్టవిరుద్ధంగా ఏర్పాటు చేసిన లద్దాఖ్ కేంద్రపాలిత ప్రాంతాన్ని చైనా ఎన్నడూ గుర్తించలేదని పేర్కొంది. అలాగే, భారత్ ప్రచారం చేస్తున్న ప్రామాణిక పేర్లను సైతం గట్టిగా వ్యతిరేకించింది. ఈ మేరకు

బీజింగ్‌లో చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ మంగళవారం బీజింగ్‌లో మీడియాతో మాట్లాడారు. "భారత్ తీసుకున్న ఈ చర్య చట్టవిరుద్ధం. చైనా– భారత్ సరిహద్దులోని పశ్చిమ భాగం చైనాకు చెందినది అనే వాస్తవాన్ని ఇది మార్చదు. ఈ నిర్ణయం వల్ల సరిహద్దు ప్రాంతాలపై మా వైఖరి మారదు"అని పేర్కొన్నారు.

అసలేం జరిగింది

లద్దాఖ్‌లోని కీలక ప్రాంతాలను భారత అధికారిక మ్యాప్‌లో గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం ఈ నెల 2న నిర్ణయం తీసుకుంది. ఆ జాబితాలో లద్దాఖ్‌లోని 28 కీలక ప్రాంతాలు, పర్వతాలు, లోయలు, మంచు కొండలు, పర్వత మార్గాలకు భారత్ పేర్లు ఖరారు చేసింది. కేంద్ర హోం శాఖ, లద్దాఖ్ పాలన యంత్రాంగం సంయుక్తంగా ఈ చర్యలు తీసుకున్నాయి. ఆ జాబితాలో గోగ్రా, హాట్ స్ప్రింగ్స్ వంటి కీలక ప్రాంతాలు ఉన్నాయి. తూర్పు లద్దాఖ్?లో భారత్, చైనా మధ్య 2020లో తీవ్ర ఉద్రిక్తతలు ఏర్పడిన నేపథ్యంలో అదే ఏడాది మే 5న పాంగాంగ్ సరస్సు ప్రాంతంలో ఇరు దేశాల సైనికుల మధ్య ఘర్షణ జరిగింది. అనంతరం ఇరుదేశాల మధ్య సరిహద్దు ఉద్రిక్తతలు పెరిగాయి. అయితే, పరిస్థితిని చక్కదిద్దేందుకు ఇరు దేశాలు చర్చలు జరిపాయి. 2022లో కొన్ని ప్రాంతాల్లో సైనిక బలగాలను వెనక్కి తీసుకునే ప్రక్రియ మొదలైంది. ఈ నేపథ్యంలో గోగ్రా, హాట్ స్ప్రింగ్స్ వంటి ప్రాంతాలకు ప్రాధాన్యం ఉంది. సరిహద్దులో ఎక్కడెక్కడ కీలక ప్రాంతాలు ఉన్నాయో స్పష్టంగా గుర్తించడం భారత సైనిక గస్తీకి, అధికారిక రికార్డుల నిర్వహణకు ఉపయోగపడుతుంది.

గోగ్రా, హాట్ స్ప్రింగ్స్ ప్రాంతాలు వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి భారత సైన్యం గస్తీ నిర్వహించడానికి కీలకంగా ఉంటాయి. వీటిలో అలీషా గిరి, బ్రంగ్సా, చాప్చింగల్ పాస్, కనిష్క శిఖరం, కరుణ్ పీర్ పర్వతం, కుక్సెల్, మార్తాండ్ గిరి, పర్చిక్ హిమానీనదం, స్కామి హిమానీనదం, షాచ్మిరిక్ పాస్, ష్యోర్గా వ్యాలీ, జోరావర్ శిఖరం, డెప్సాంగ్ కంపాస్, డ్రాక్ కార్పో, జోల్మోరి, జ్ఞెనాంగ్, కుమారాయనా పాలింట్, పాన్కియాంగ్‌ల్ ఉన్నాయి. గిరి, గురు రిన్‌పోచే, షామల్ లుంగ్‌పా, యాంగ్‌పా నది, మార్ప లోత్సవ రి, మిలరేప కాంగ్రి, శివ రి, మహేశ్వర రి ప్రాంతాలు ఉన్నాయి.

దేశ ప్రజలంతా మాతో ఉన్నారు

లదేశంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం విపక్షాలు, విద్యార్థి, పౌర సంఘాలు ఏకతాటిపై నిలబడి ఐక్యపోరాటం చేస్తున్నట్లు లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తెలిపారు. ఆయన తన నివాసంలో 'ఇండీ' కూటమి నేతలకు, పౌర, విద్యార్థి సంఘాల ప్రతినిధులకు తేనీటి విందు ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడిన రాహుల్‌గాంధీ, ఓటు చోరీకి బాధ్యులైన ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జజుజ జ్ఞానేశ్ కుమార్‌ను కోర్టు ముందు నిలబెట్టడమే ప్రతిపక్షాల లక్ష్యమన్నారు. సుప్రీం కోర్టుతో పాటు ప్రధాన న్యాయమూర్తిపై తమకు అత్యంత గౌరవం ఉందన్నారు. ఈ విషయంలో న్యాయవ్యవస్థ తన పాత్రను నిర్వర్తిస్తుందని ఆశిస్తున్నట్లు రాహుల్‌గాంధీ తెలిపారు.

మోదీ సారథ్యంలోని ప్రభుత్వం దేశంలో ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికల వ్యవస్థను నాశనం చేసిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. జంతర్ మంతర్?ను డినోటిఫై చేయటాన్ని ఆయన ఖండించారు. దేశ ప్రజలంతా తమతో ఉన్నారని రాహుల్ గాంధీ చెప్పారు. దేశ భవిష్యత్తు కోసమే తాము పోరాటం చేస్తున్నామన్నారు. సోమవారం జరిగిన నిరసనలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారని చెప్పారు. సోమవారం దిల్లీ వీధుల్లో తాము చేపట్టిన నిరసనలకు హాజరై, మద్దతు తెలిపిన ప్రజలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఓటు చోరీ వెనుక ఎవరున్నా శిక్ష అనుభవించాల్సిందేనని స్పష్టంచేశారు. జజుజ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసేవరకు రాజకీయ, ప్రజా నిరసనలు కొనసాగుతాయని రాహుల్ గాంధీ తేల్చిచెప్పారు.

"మేమంతా ఇక్కడ ఏకతాటిపై, ఒక్కటిగా నిలబడి ఉన్నాం. నేను సోమవారం చెప్పినట్లు సమాంతరంగా నిరసనలు ఏమీ

లేవు. అది ఒకే ఒక్క నిరసన. ఆ నిరసన లక్ష్యం కూడా ఒకటే. దేశంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించటం. దేశంలో ప్రజాస్వామ్యం, ఎన్నికల వ్యవస్థలు నాశమయ్యాయి. రాజ్యాంగాన్ని చింపివేశారు. నిజమైన ప్రజాస్వామ్య పాలన పునరుద్ధరణకు మేమంతా కలిసి పోరాటం చేస్తున్నాం. దేశంలో ప్రజాస్వామ్యం, ఎన్నికల ప్రక్రియను నాశనం చేశారు. ధ్వంసమైన ప్రజాస్యామ్యాన్ని పునరుద్ధరించడమే మా లక్ష్యం. జంతర్‌మంతర్‌ను డినోటిఫై చేయడాన్ని ఖండిస్తున్నాం. దేశ ప్రజలంతా మాతో ఉన్నారు. దేశ భవిష్యత్తు కోసమే మేము పోరాటం చేస్తున్నాం. నిన్న జరిగిన నిరసనల్లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఓటు చోరీ వెనుక ఎవరు ఉన్నా శిక్ష అనుభవించాల్సిందే. జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేసే వరకు రాజకీయ, ప్రజా నిరసనలు కొనసాగుతాయి."

"దేశానికి ఉన్న ఒకే ఒక శత్రువు బీజేపీ. నిరసనలు తెలిపే హక్కును కూడా బీజేపీ లాక్కుంది. ప్రజాస్వామ్యం కోసం ఎంతో మంది ప్రాణ త్యాగాలు చేశారు. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌పై చట్టపరంగా క్రిమినల్ చర్యలు తీసుకోవాలి. ఓటు చోరీతోనే బంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వచ్చింది. స్వేచ్ఛాయుత ఎన్నికల వ్యవస్థను జ్ఞానేశ్‌కుమార్ నాశనం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ చోరీ చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియను వెంటనే ఆపాలి. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌పై చట్టపరంగా క్రిమినల్ చర్యలు తీసుకోవాలి. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌పై ప్రజలు కోపంగా ఉన్నారు. నిరసనలను అణిచివేయాలని చూస్తున్నారు. జంతర్‌మంతర్‌లో నిరసనలు చేయకుండా డీనోటిఫై చేశారు. జంతర్‌మంతర్‌ను డీనోటిఫై చేస్తే నిరసనలు ఎక్కడ చేయాలి? రాజ్యాంగ సంస్థలు ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మలుగా మారాయి." అని ఇండియా కూటమి నేతలు విమర్శించారు.

ఈ తేనీటి విందు భేటీకి౼ా×జజ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, సోనియా గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేష్, శశిథరూర్, పవన్ ఖేడాతోపాటు ఆర్జేడీ నేతలు తేజస్వీ యాదవ్, మనోజ్ ఝా, జేఎంఎం నుంచి మహువా మాజీ, టీఎంసీ నేత మహువా మొయిత్రా, లెఫ్ట్ నేతలతోపాటు విద్యార్థి, పౌర సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ భేటీకి ముందు రాహుల్ గాంధీ 'ఎక్స్'లో ఓ పోస్టు పెట్టారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించే ఈ ప్రజా ఉద్యమంలో ప్రతిపక్షాలన్నీ ఐక్యంగా ఉన్నాయని చెప్పారు. తమ పోరాటం కొనసాగుతుందన్నారు. తేనీటి విందు తర్వాత మీడియాతో మాట్లాడనున్నట్లు తెలిపారు. ఆందోళనలన్నీ ఒక్కటే అని రాహుల్ పేర్కొన్నారు.

దేశ ప్రజలంతా మోదీ, ఎన్డీఏ వైపే-

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రతిపక్షాల తీరుపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ సాధిస్తున్న అపారమైన ప్రజాదరణను జీర్ణించుకోలేక ప్రతిపక్షాలు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నాయని మండిపడ్డారు. ౼ా×= సాకుతో దేశంలోకి చొరబాటుదారులను ఓటర్లుగా మార్చాలనే కాంగ్రెస్ కుట్రలను దేశ ప్రజలు పూర్తిగా అర్థం చేసుకున్నారని స్పష్టం చేశారు. 2029 సార్వత్రిక ఎన్నికల్లోనూ కాంగ్రెస్ కూటమికి ఘోర పరాజయం తప్పదని అమిత్ షా జోస్యం చెప్పారు. బీజేపీ, మోదీల విజయాన్ని ఏదో ఒక కారణం చెప్పి కొట్టిపారేసే బదులు, కాంగ్రెస్ పార్టీ తమ వైఫల్యాలపై ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ఒకప్పుడు సుదీర్ఘకాలం ఏలిన రాష్ట్రంలోనే గత 41 ఏళ్లుగా కాంగ్రెస్ ఒక్క ఎన్నిక కూడా గెలవలేకపోవడమే అందుకు నిదర్శనమన్నారు. కల్పిత మీడియా ఈవెంట్లు, నిరంతర అబద్ధాల ద్వారా ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవడం సాధ్యం కాదని హితవు పలికారు. వచ్చే 2029 సార్వత్రిక ఎన్నికల్లోనూ ఎన్‌డీఏ కూటమి భారీ మెజారిటీతో విజయం సాధించబోతోందని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ ఆయన మిత్రపక్షాలు వరుసగా నాలుగో ఓటమికి సిద్ధంగా ఉండాలని వ్యాఖ్యానించారు. "బీజేపీ, మోదీ సాధిస్తున్న ప్రజాదరణను కేవలం ఒక ఎస్ఐఆర్ కారణమని కొట్టిపారేస్తున్నారు. మీరు నిజానికి ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఒకప్పుడు మీరు సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న ఒక పెద్ద రాష్ట్రంలో(గుజరాత్‌లో), గత 41 ఏళ్లుగా ఒక్క ఎన్నికల్లో కూడా గెలవలేకపోయారు. ఇది మీ పార్టీ తీవ్రంగా ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన విషయం. ఇటీవలే దేశంలో మూడు రాష్ట్రాల్లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయింది. ౼ా×= ముసుగులో చొరబాటుదారులకు రక్షణ కల్పించే మీ వ్యూహాన్ని దేశప్రజలు పూర్తిగా అర్థం చేసుకున్నారు. ఇకపై వారు మీ కుతంత్రాలకు లొంగరని నేను రాహుల్ గాంధీకి చెప్పాలనుకుంటున్నాను. 2029లో ఘోర పరాజయాన్ని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని రాహుల్, ఆయన సహచరులకు కూడా నేను చెప్పాలనుకుంటున్నాను. 2029 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే భారీ మెజారిటీని సాధించబోతోంది. కాంగ్రెస్ మరొక పరాజయం వైపు, వరుసగా నాల్గో ఓటమి వైపు పయనిస్తోంది. దేశప్రజలు మోదీ, బీజేపీ, ఎన్డీయే వెంటే ఉన్నారు. ఈ సత్యాన్ని మీరు తిరస్కరించలేరు." రాష్ట్రాలు, ఉపఎన్నికల్లో కాంగ్రెస్‌కు వరుస ఓటములు తప్పట్లేదని అమిత్ షా తెలిపారు. గుజరాత్, బంగాల్, తమిళనాడు, యూపీలో కాంగ్రెస్ దారుణ పరాజయం పొందిందన్నారు. ఈ ఓటములకు ఎన్నికల సంఘాన్ని నిందించవద్దని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన అన్ని ఉపఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయిందని, అందుకే కొత్తగా బ్యాలెట్ బాక్సులు అంటోందని ఎద్దేవా చేశారు. ఇవే ఈవీఎంలతో అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచింది కదాని అడిగారు. మీడియా దృష్టిని ఆకర్షించేందుకే ఈ ఆందోళనలు చేస్తుందని దుయ్యబట్టారు. "ఇటీవల దేశంలోని మూడు రాష్ట్రాల్లో బంగాల్, తమిళనాడు, పుదుచ్చేరిలో ఉప ఎన్నికలు జరిగాయి. బంగాల్, తమిళనాడు, పుదుచ్చేరిలో జరిగిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు కూడా గెలవలేదు. నౌగావ్‌లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి 1,42,000 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. బీజేపీ ఈ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ నుంచి కైవసం చేసుకుంది. నందిగ్రామ్‌లో బీజేపీ అభ్యర్థి 76శాతం ఓట్లతో గెలిచి 1,22,000 ఓట్ల భారీ ఆధిక్యాన్ని సాధించారు. బంగాల్‌లోని రెజీనగర్‌లో బీజేపీ 75,000కు పైగా ఓట్ల తేడాతో విజయం సాధించి తృణమూల్ నుంచి ఆ స్థానాన్ని చేజిక్కించుకుంది. అలాగే పుదుచ్చేరిలో మిత్రపక్షమైన ౼ా×చీ=జకి చెందిన చీణూా అభ్యర్థి 8,482 ఓట్ల తేడాతో గెలుపొందగా, కాంగ్రెస్ కేవలం 22% ఓట్లను మాత్రమే సాధించగలిగింది" అమిత్ షా అన్నారు.

కేంద్రమంత్రి మురుగన్ రాజీనామా

అక్కడ బీజేపీని బలోపేతం చేయడమే లక్ష్యం!

తమిళనాడులో బీజేపీని బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో, కేంద్ర సహాయ మంత్రి ఎల్. మురుగన్ మంగళవారం తన పదవికి రాజీనామా చేశారు.

కేంద్ర సహాయ మంత్రి ఎల్. మురుగన్ మంగళవారం తన మంత్రి పదవికి, అలాగే రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తమిళనాడులో బీజేపీని బలోపేతం చేసేందుకు తాను అక్కడికి తిరిగి వెళ్లాలని అనుకుంటున్నట్లు తెలిపారు. ఈ విషయమై మురుగన్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాశారు. ప్రస్తుతం సమాచార, ప్రసార శాఖ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో సహాయ మంత్రి పదవిలో ఉన్న మురుగన్? ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా తన రాజీనామాపై బీజేపీ నాయకుడు ఎల్. మురుగన్ మీడియాతో మాట్లాడారు. "నేను తమిళనాడు వెళ్లాలనుకుంటున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాశా. రాష్ట్రంలో మా పార్టీని బలోపేతం చేసి, 2029 ఎన్నికలకు రంగం సిద్ధం చేయాలనుకుంటున్నా. ప్రధాని ఎల్లప్పుడూ తమిళుల ఆత్మగౌరవాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లారు. రెండు రోజుల క్రితం ఆయన తమిళనాడులో కూడా పర్యటించారు. ఆయన పట్ల ప్రజల ఉత్సాహాన్ని, ప్రేమను, ఆప్యాయతను నేను ప్రత్యక్షంగా చూశా. భారతదేశం, తమిళనాడు, బీజేపీ పట్ల మోదీకున్న అంకితభావాన్ని చూశాక, నేను కూడా పార్టీకి మరింత సమయం కేటాయించాలనే కోరిక నాలో కలిగింది. ఆయన నాయకత్వం నుంచి నేను పొందిన స్ఫూర్తి నాలోని బాధ్యతా భావాన్ని మరింత బలపరిచింది. కాబట్టి, ఇప్పుడు నేను క్షేత్రస్థాయికి తిరిగి వెళ్లి, మన కార్యకర్తలతో కలిసి నిలబడాలని భావిస్తున్నా. అంతేకాదు, 2029 లోక్‌సభ ఎన్నికల ముందు తమిళనాడులో బీజేపీని బలోపేతం చేయడానికి పూర్తి సమయం అంకితం చేయాలనుకుంటున్నా. మంత్రి పదవుల నుంచి నాకు ఉపశమనం కలిగించి, పార్టీని బలోపేతం చేయడానికి నన్ను రాష్ట్రానికి పంపాలని ప్రధానమంత్రిని అభ్యర్థించా."

భారత మాతకు, తమిళనాడుకు సేవ చేయడం నాకు దక్కిన గొప్ప గౌరవం

మోదీ నాయకత్వంలో 'భారత మాత'కు, తమిళనాడుకు సేవ చేయడం తన జీవితంలో దక్కిన అత్యంత గొప్ప గౌరవమని మురుగన్? అన్నారు. సామాన్య పౌరుడి నుంచి కేంద్ర మంత్రి స్థాయి వరకు తాను సాగించిన ప్రయాణాన్ని మురుగన్ గుర్తుచేసుకున్నారు. రోజువారీ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించిన కుటుంబంలో జన్మించిన నేను, ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్ర మంత్రివర్గంలో పనిచేయడం నా జీవితంలో లభించిన గొప్ప అదృష్టం. ఇకపై నేను ప్రతి గ్రామానికి, ప్రతి వీధికి వెళ్లి, ప్రజలను కలుస్తూ, మన కార్యకర్తలకు అండగా నిలుస్తూ, రాష్ట్రంలోని ప్రతి ప్రాంతంలోనూ పార్టీ ఉనికిని విస్తరించడంలో సహాయపడాలనుకుంటున్నాను. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్' సందేశాన్ని ప్రతి ఒక్కరికీ చేరవేయాలని, 'వికసిత్? భారత్' దిశగా సాగే ప్రయాణంలో ప్రతి కుటుంబం తమ స్థానాన్ని గుర్తించేలా సహాయపడాలని నేను కోరుకుంటున్నాను" అని మురుగన్? పేర్కొన్నారు.

మురుగన్? రాజీకీయ నేపథ్యం

కాగా, మురుగన్ 2021 సెప్టెంబర్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా పనిచేస్తున్నారు. 2024 ఏప్రిల్?లో మధ్యప్రదేశ్ నుంచి ఎగువ సభకు తిరిగి ఎన్నికయ్యారు. ఆయన పదవీకాలం 2030 ఏప్రిల్?లో ముగుస్తుంది. అయితే, తాను తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయాలనుకుంటున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఇటీవల ముగిసిన రాజ్యసభ ఎన్నికల్లో ఉత్తర్?ప్రదేశ్ నుంచి కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి కూడా బీజేపీ తిరిగి అవకాశం కల్పించలేదు. అయినప్పటికీ, ఆయన కేంద్ర మంత్రివర్గంలో సభ్యుడిగా కొనసాగుతున్నారు. అదేవిధంగా, వినియోగదారుల వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బి.ఎల్. వర్మకు కూడా ఎగువ సభ ఎన్నికలకు తిరిగి నామినేషన్ దక్కలేదు. ఆయన కూడా తన పదవిలో కొనసాగుతున్నారు.

జాతీయ రహదారిపై మృత్యుఘంటికలు!

- అక్రమ పార్కింగే ప్రమాదాలకు కారణమా?
- చెన్నై -నెల్లూరు హైవేపై మినీ లారీని ఢీకొన్న కంటైనర్.. డ్రైవర్‌కు తీవ్ర గాయాలు
- రహదారికి ఇరువైపులా భారీ వాహనాల నిలిపివేతతో ప్రమాదకర పరిస్థితులు..
- చర్యలు తీసుకోవాలని వాహనదారుల డిమాండ్

సూళ్లూరుపేట, స్వర్ణసాగరం, అక్టోబరు 13: జాతీయ రహదారిపై ప్రయాణం సురక్షితంగా సాగాల్సింది పోయి.. వాహనదారులకు ఆందోళన కలిగిస్తోంది. తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పరిధిలోని జాతీయ రహదారి--16పై రహదారికి ఇరువైపులా భారీ వాహనాలను నిలిపి ఉంచుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రాత్రి వేళల్లో రోడ్డుపై నిలిపి ఉంచిన లారీలు ఇతర వాహనదారులకు ప్రమాదకరంగా మారుతున్నాయని స్థానికులు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం రాత్రి ముందు వెళ్తున్న మినీ లారీని వెనుక నుంచి మరో మినీ కంటైనర్ ఢీకొట్టిన ఘటన ఈ సమస్యను మరోసారి తెరపైకి తెచ్చింది. ఈ ప్రమాదంలో కంటైనర్ డ్రైవర్ తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. రహదారిపై అక్రమ పార్కింగ్‌ల నియంత్రణకు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మినీ లారీని ఢీకొన్న కంటైనర్

సోమవారం రాత్రి చెన్నై నుంచి నెల్లూరు వైపు జాతీయ రహదారిపై ఓ మినీ లారీ వెళ్తోంది. సూళ్లూరుపేట పరిధిలో ఆ వాహనం అకస్మాత్తుగా బ్రేకులు వేయడంతో వెనుక నుంచి వస్తున్న కేఎస్ఆర్ ట్రాన్స్‌పోర్ట్‌కు చెందిన మినీ కంటైనర్ అదుపు తప్పి ముందున్న లారీని ఢీకొట్టినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపినట్లు సమాచారం. రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడిన ఈ ఘటనలో కంటైనర్ క్యాబిన్ కుడివైపు భాగం తీవ్రంగా దెబ్బతింది. డ్రైవర్‌కు గాయాలు కావడంతో స్థానికుల సహాయంతో సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అతని ఆరోగ్య పరిస్థితిపై అధికారిక సమాచారం అందాల్సి ఉంది. ప్రమాదం జరిగిన సమయంలో సమీపంలోని డాబాలో వినియోగదారులు ఉన్నారని, కంటైనర్ అదుపు తప్పి అటువైపు దూసుకెళ్లి ఉంటే మరింత తీవ్ర పరిణామాలు ఎదురయ్యేవని ప్రత్యక్ష సాక్షులు ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలిసింది. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్రేన్ సహాయంతో ప్రమాదానికి గురైన వాహనాలను పక్కకు తొలగించారు. దీంతో ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

రహదారికి ఇరువైపులా వాహనాల నిలిపివేత

చెన్నై--నెల్లూరు జాతీయ రహదారిపై కొన్ని ప్రాంతాల్లో లారీలు, భారీ వాహనాలను రహదారి పక్కనే నిలిపి ఉంచుతున్నారనే ఫిర్యాదులు ఉన్నాయి. రాత్రి వేళల్లో చీకటి, వాహనాల వేగం, ఎదురుగా వచ్చే వాహనాల హెడ్‌లైట్ల కాంతి కారణంగా రహదారి పక్కన నిలిపిన వాహనాలను గుర్తించడం కష్టమవుతోందని డ్రైవర్లు చెబుతున్నారు. పార్కింగ్ చేసిన వాహనాల వెనుక భాగంలో తగిన హెచ్చరికలు, రిఫ్లెక్టర్లు కనిపించకపోతే ప్రమాద ముప్పు మరింత పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారిపై వాహనాలను ఎక్కడపడితే అక్కడ నిలిపివేయకుండా నియంత్రించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది. అయితే సూళ్లూరుపేట పరిధిలో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కనిపించడం లేదని వాహనదారులు విమర్శిస్తున్నారు. ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతోపాటు, రహదారిపై వాహనాల నిలిపివేతను నియంత్రించాలని కోరుతున్నారు.

గత ప్రమాదాల నుంచి గుణపాఠం లేదా?

సూళ్లూరుపేట పరిధిలో గతంలోనూ రహదారిపై వాహనాల నిలిపివేతకు సంబంధించి పలు ప్రమాదాలు జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. వాటిలో ప్రాణనష్టం, గాయాల ఘటనలు చోటుచేసుకున్నాయని పేర్కొంటున్నారు. అయితే గతంలో జరిగిన ప్రమాదాల సంఖ్య, వాటికి అక్రమ పార్కింగ్ కారణమన్న అంశాలపై అధికారిక వివరాలు ధ్రువీకరించాల్సి ఉంది. ఒకే ప్రాంతంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయనే ఫిర్యాదులు వస్తున్నప్పుడు సంబంధిత శాఖలు క్షేత్రస్థాయిలో పరిశీలించి కారణాలను గుర్తించాల్సిన అవసరం ఉంది. ప్రమాదాలకు కారణమయ్యే అంశాలను గుర్తించకుండా, ఘటన జరిగిన తర్వాతే స్పందిస్తే సమస్యకు శాశ్వత పరిష్కారం లభించదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

బ్లాక్‌స్పాట్ల గుర్తింపుతోనే సరిపోతుందా?

జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించడం ఎంత ముఖ్యమో, అక్కడ ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టడం కూడా అంతే అవసరం. బ్లాక్‌స్పాట్లుగా గుర్తించిన ప్రాంతాల్లో హెచ్చరిక సూచికలు, రహదారి వెలుతురు, రిఫ్లెక్టర్లు, అవసరమైన భద్రతా ఏర్పాట్లు ఉన్నాయా? వాహనాల అక్రమ నిలిపివేతను అరికట్టేందుకు నిరంతర పర్యవేక్షణ జరుగుతోందా? అనే ప్రశ్నలు వాహనదారుల నుంచి వినిపిస్తున్నాయి. టోల్ వసూళ్లతోపాటు రహదారి నిర్వహణ, ప్రయాణికుల భద్రతకు సంబంధించిన బాధ్యతలను కూడా సంబంధిత సంస్థలు సమర్థంగా నిర్వర్తించాలని ప్రజలు కోరుతున్నారు. అయితే సూళ్లూరుపేట పరిధిలోని నిర్దిష్ట ప్రాంతాన్ని అధికారికంగా బ్లాక్‌స్పాట్‌గా గుర్తించారా? అక్కడ గతంలో ఎన్ని ప్రమాదాలు జరిగాయి? అనే వివరాలు సంబంధిత శాఖలు వెల్లడించాల్సి ఉంది.

హోటళ్లు, పార్కింగ్ ప్రాంతాలపై పర్యవేక్షణ అవసరం

జాతీయ రహదారి పక్కన ఉన్న కొన్ని హోటళ్లు, ఇతర వాణిజ్య సంస్థలకు వచ్చే భారీ వాహనాలు రహదారిపై నిలుస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. వాహనాలను సురక్షితమైన పార్కింగ్ ప్రదేశాల్లో నిలిపేలా సంబంధిత నిర్వాహకులకు సూచనలు ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. అయితే హోటల్ యజమానులు ఉద్దేశపూర్వకంగా అక్రమ పార్కింగ్‌ను ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలకు స్వతంత్ర ధ్రువీకరణ అవసరం. పార్కింగ్‌కు అనువైన స్థలాల లభ్యత, రహదారి పక్కన వాహనాల నిలిపివేతకు దారితీస్తున్న కారణాలు, నిబంధనల ఉల్లంఘనలపై అధికారులు సమగ్రంగా పరిశీలించాలి. నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఇకనైనా భద్రతా చర్యలు చేపట్టాలి

సూళ్లూరుపేట పరిధిలో జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు పోలీసులు, జాతీయ రహదారి అధికారులు సమన్వయంతో పనిచేయాలని వాహనదారులు కోరుతున్నారు. రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను బలోపేతం చేయడం, ప్రమాదకరంగా నిలిపిన భారీ వాహనాలను తొలగించడం, తగిన హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, సురక్షిత పార్కింగ్ ప్రాంతాలను గుర్తించడం వంటి చర్యలు చేపట్టాలని సూచిస్తున్నారు. ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించడమే కాకుండా, ప్రమాదాలకు దారితీసే పరిస్థితులను ముందుగానే గుర్తించి నివారించాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. జాతీయ రహదారిపై ప్రయాణించే ప్రతి ఒక్కరి ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

అభ్యర్థుల ఎంపికపై పూర్తి స్థాయిలో ఫోకస్

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ఊపందుకోవడంతో ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపికపై పూర్తి స్థాయిలో ఫోకస్ పెట్టింది. కూటమి ప్రభుత్వానికి గట్టి పోటీ ఇచ్చేలా బలమైన నేతలను బరిలోకి దించేందుకు పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లిలోని కేంద్ర కార్యాలయంలో పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లు, సీనియర్ నాయకులతో అత్యంత కీలకమైన సమావేశాన్ని నిర్వహించనున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్ అభ్యర్థుల ఎంపికను వీలైనంత త్వరగా పూర్తి చేసి క్షేత్రస్థాయిలో ప్రచారాన్ని ముమ్మరం చేయాలని జగన్ భావిస్తున్నారు. స్థానిక సమరంలో అందరికంటే ముందే అభ్యర్థులను ప్రకటించి సైకలాజికల్ అడ్వాంటేజ్ దక్కించుకోవాలనే వ్యూహంతో వైఎస్సార్‌సీపీ ఉంది. ఇందులో భాగంగానే ఇప్పటికే నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అభ్యర్థిగా సీనియర్ నేత ఆనం విజయ్‌కుమార్ రెడ్డి పేరును వైఎస్ జగన్ అధికారికంగా ఖరారు చేశారు. రిజర్వేషన్ల సమీకరణాలను బేస్ చేసుకుని రేపు జరగబోయే రీజనల్ కోఆర్డినేటర్ల సమావేశంలో మిగిలిన ప్రధాన నగరాల మేయర్ అభ్యర్థుల ఎంపికపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. రాజకీయంగా అత్యంత ప్రతిష్ఠాత్మకమైన కీ-కార్పొరేషన్లపై ఈ భేటీలో ప్రధానంగా చర్చ జరగనుంది. విజయవాడ, గుంటూరు, వైజాగ్, కాకినాడ, ఒంగోలు, కడప, అనంతపురం నగరాల మేయర్ అభ్యర్థులను రేపటి సమావేశం ముగిసిన అనంతరం వైఎస్ జగన్ అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో బలమైన ప్రచారం సాగుతోంది. ఇప్పటికే గుంటూరు మేయర్ స్థానానికి మాజీ మంత్రి అంబటి రాంబాబు కుమార్తె పేరు కూడా పరిశీలనలోకి వచ్చినట్లు లీకులు వస్తుండటంతో, రేపటి అధికారిక లిస్ట్‌పై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. కూటమి ప్రభుత్వ కక్షసాధింపు చర్యలు, అక్రమ కేసులను ధీటుగా ఎదుర్కొంటూ క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్‌ను సమాయత్తం చేయాలని రీజనల్ కోఆర్డినేటర్లకు వైఎస్ జగన్ దిశా నిర్దేశం చేయనున్నారు. పోలింగ్ బూత్ ల వారీగా నిఘా ఉంచడం, అభ్యర్థుల ఆర్థిక, సామాజిక బలాలను అంచనా వేయడం వంటి అంశాలపై సజ్జల రామకృష్ణారెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, మిథున్ రెడ్డి తదితర ప్రాంతీయ సమన్వయకర్తలతో జగన్ వన్-టు-వన్ సమీక్షించనున్నారు. రేపటి ప్రకటనతో ఏపీ మున్సిపల్ ఎన్నికల రాజకీయం మరింత ఊపందుకోనుంది. రాజకీయాల్లో సామాజిక వర్గాల సమీకరణాలు కీలక పాత్ర పోషిస్తాయి. అయితే కేవలం కుల సమీకరణాలను ఆధారంగా చేసుకుని ఎన్నికల్లో విజయం సాధించడం సాధ్యం కాదు. ప్రజల్లో పలుకుబడి, స్థానిక సమస్యలపై అవగాహన, నాయకుడి బలం, పార్టీ శ్రేణులతో సంబంధాలు కూడా ఫలితాలను ప్రభావితం చేస్తాయి. ఈ విషయాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇప్పటికైనా పరిగణనలోకి తీసుకోవాలనే చర్చ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించాలనే ఉద్దేశంతో తీసుకున్న కొన్ని నిర్ణయాలు ఆశించిన ఫలితాలను ఇవ్వకపోవడంతో పార్టీ వ్యూహాలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మంగళగిరి నియోజకవర్గంలో జరిగిన పరిణామాలు ఈ చర్చకు ఉదాహరణగా నిలుస్తున్నాయి. గతంలో బలమైన స్థానిక నాయకుడిగా గుర్తింపు పొందిన ఆళ్ల రామకృష్ణారెడ్డిని పక్కనపెట్టి, మురుగుడు లావణ్యకు అవకాశం కల్పించడం ద్వారా బీసీ సామాజిక వర్గానికి ప్రాధాన్యం ఇవ్వాలని పార్టీ భావించింది. అయితే ఎన్నికల్లో ఆమె విజయం సాధించలేకపోయారు. ఓటమి తర్వాత నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలను బలోపేతం చేయడంపై కూడా మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సామాజిక సమీకరణాలతో పాటు అభ్యర్థి స్థానిక బలం, ప్రజలతో అనుబంధాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరాన్ని ఈ పరిణామం గుర్తుచేస్తోంది. విజయవాడ నగర రాజకీయాల్లోనూ ఇలాంటి చర్చ కనిపిస్తోంది. నగర మేయర్ పదవి విషయంలో బీసీ మహిళకు అవకాశం కల్పించాలనే నిర్ణయాన్ని వైసీపీ తీసుకుంది. ఈ క్రమంలో రాయన భాగ్యలక్ష్మి మేయర్‌గా బాధ్యతలు చేపట్టారు. అయితే ఆమె నాయకత్వం, నగర రాజకీయాల్లో పార్టీకి వచ్చిన ప్రయోజనాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కీలకమైన స్థానాల్లో సామాజిక ప్రాతినిధ్యాన్ని పెంచడం ఎంత ముఖ్యమో, ఆ పదవుల్లో ఉన్నవారు ప్రజల్లో గుర్తింపు సంపాదించడం, పార్టీకి రాజకీయంగా ఉపయోగపడటం కూడా అంతే ముఖ్యమనే వాదన వినిపిస్తోంది. గత ఎన్నికల్లో విజయవాడ వెస్ట్ నియోజకవర్గంలో కూడా వైసీపీ ప్రయోగం ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. అట్టడుగు వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో తీసుకున్న నిర్ణయాలు ఎన్నికల్లో విజయంగా మారకపోవడంతో అభ్యర్థుల ఎంపిక విధానంపై సమీక్ష అవసరమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వెనుకబడిన వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించడం తప్పు కాదు. అయితే అభ్యర్థి సామర్థ్యం, స్థానికంగా ఉన్న బలం, ఎన్నికల నిర్వహణలో అనుభవం వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. ప్రస్తుతం వైసీపీ ముందున్న మరో ప్రధాన సమస్య పార్టీలోని అంతర్గత విభేదాలు. కొన్ని నియోజకవర్గాల్లో సమన్వయకర్తలు, సీనియర్ నాయకుల మధ్య విభేదాలు పెరుగుతున్నాయనే చర్చ ఉంది. వీటిని పరిష్కరించకుండా వదిలేస్తే పార్టీ కేడర్‌పై ప్రభావం పడే అవకాశం ఉంది. స్థానిక ఎన్నికలకు ముందే నాయకుల మధ్య సమన్వయం పెంచడం, నియోజకవర్గాల వారీగా పార్టీ బలాబలాలను అంచనా వేయడం అవసరం. సామాజిక సమీకరణాలు రాజకీయాల్లో ముఖ్యమైనవే అయినప్పటికీ అవే విజయానికి హామీ ఇవ్వవు. బలమైన నాయకత్వం, ప్రజలతో నిరంతర సంబంధాలు, సమర్థమైన అభ్యర్థుల ఎంపిక, అంతర్గత సమస్యల పరిష్కారం కూడా కీలకం. ఈ అంశాలపై వైసీపీ నాయకత్వం దృష్టి పెట్టకపోతే భవిష్యత్తు ఎన్నికల్లో సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉంది. పార్టీ పునరుద్ధరణకు వ్యూహాత్మక మార్పులు ఎంతవరకు ఉపయోగపడతాయన్నది జగన్ తీసుకునే నిర్ణయాలపై ఆధారపడి ఉంటుంది

అనారోగ్య బాధితుడికి రూ.7.27 లక్షల ఎల్‌ఓసీ అందజేత

విజయవాడ, మహానగర్

అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎమ్మెల్యే సుజనా చౌదరి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎల్‌ఓసీలను మంజూరు చేయిస్తున్నారు. ఇందులో భాగంగా భవానిపురంలోని ఎన్డీయే కార్యాలయంలో కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ మంగళవారం వించిపేటకు చెందిన మాడుగుల విష్ణు చైతన్యకు మెరుగైన వైద్యం కోసం రూ.7.27 లక్షల విలువైన ఎల్‌ఓసీని అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న చైతన్యకు త్వరితగతిన ఎల్‌ఓసీ మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

నదుల అనుసంధానంతో దక్షిణాది రాష్ట్రాలకు మహాప్రయోజనం

-మొదటిపేజీ తరువాయి

పాటు అన్ని రాష్ట్రాలు సమగ్రంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో పురోగమిస్తోందని, గోదావరి--కావేరి నదుల అనుసంధాన ప్రాజెక్టు సాకారమవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పెన్నా, గోదావరి, కృష్ణా, కావేరి, తుంగభద్ర నదులను అనుసంధానిస్తే నాలుగు రాష్ట్రాలకు ప్రయోజనం కలుగుతుందని వివరించారు. దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొన్న తమిళనాడు సీఎం విజయ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ జోసెఫ్ మాట్లాడుతూ నవరాత్రి వేడుకలు, విజయవాడ ఉత్సవ్ 2.0లో పాల్గొనడం తనకు గౌరవంగా భావిస్తున్నానన్నారు. ప్రజలందరికీ నవరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. నదుల అనుసంధాన అంశంపై చర్చించేందుకు సీఎం చంద్రబాబుతో సమావేశమయ్యే ఉద్దేశంతో విజయవాడకు వచ్చినట్లు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు తనకు అందించిన ఆత్మీయ స్వాగతం, అపూర్వ ఆతిథ్యానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రెండు రాష్ట్రాల మధ్య స్నేహపూర్వక సంబంధాలు, పరస్పర సహకారం అభివృద్ధికి దోహదపడతాయని ఆకాంక్షించారు.

రాష్ట్రంలోని 28 జిల్లా పరిషత్ ఛైర్మన్లకు రిజర్వేషన్లు ఖరారు

అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల రాజకీయాలు కీలక దశకు చేరుకున్నాయి. రాష్ట్రంలోని మొత్తం 28 జిల్లా పరిషత్ (జడ్పీ) ఛైర్మన్ పదవులకు ప్రభుత్వం రిజర్వేషన్లను ఖరారు చేస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ మంగళవారం అధికారికంగా ప్రకటన విడుదల చేశారు. ఈ నిర్ణయంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు మార్గం సుగమమైంది. గ్రామీణ ప్రాంతాల్లో పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాల్లో జిల్లా పరిషత్‌లది అత్యంత కీలకమైన పాత్ర. ఈ నేపథ్యంలో జడ్పీ ఛైర్మన్ పదవుల రిజర్వేషన్ల ఖరారుకు ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. జనాభా ప్రాతిపదికన, రొటేషన్ పద్ధతిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలతో పాటు మహిళలకు రిజర్వేషన్లు కేటాయించడం ద్వారా సామాజిక న్యాయం పాటించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. మొత్తం 28 స్థానాల్లో సామాజిక వర్గాల వారీగా చూస్తే, షెడ్యూల్డ్ కులాలకు (ఎస్సీ) 5 స్థానాలు, షెడ్యూల్డ్ తెగలకు (ఎస్టీ) 3, వెనుకబడిన తరగతులకు (బీసీ) 6 స్థానాలు దక్కాయి. మిగిలిన 14 స్థానాలను అన్‌రిజర్వ్‌డ్ కేటగిరీలో ఉంచారు. మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ, అన్ని కేటగిరీలలో కలిపి మొత్తం 14 స్థానాలను మహిళలకే కేటాయించడం విశేషం. ఓఈ రిజర్వేషన్ల ప్రకటనతో రాష్ట్రంలోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలలో సందడి మొదలైంది. ఆయా జిల్లాల్లో రిజర్వేషన్లకు అనుగుణంగా ఆశావహులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేయనున్నారు.

జిల్లాల వారీగా రిజర్వేషన్ల పూర్తి వివరాలు:

ఎస్సీ, ఎస్టీ కేటగిరీలు:

తిరుపతి -- ఎస్సీ మహిళ గుంటూరు -- ఎస్సీ మహిళ కోనసీమ -- ఎస్సీ మహిళ ఎన్టీఆర్ -- ఎస్సీ ప్రకాశం -- ఎస్సీ పోలవరం -- ఎస్టీ మహిళ అల్లూరి సీతారామరాజు -- ఎస్టీ పార్వతీపురం మన్యం -- ఎస్టీ

బీసీ కేటగిరీలు:

అనకాపల్లి -- బీసీ మహిళ శ్రీకాకుళం -- బీసీ మహిళ విజయనగరం -- బీసీ మహిళ విశాఖపట్నం -- బీసీ అనంతపురం -- బీసీ కర్నూలు -- బీసీ

అన్‌రిజర్వ్‌డ్ కేటగిరీలు:

మహిళలు: కృష్ణా, పల్నాడు, తూర్పుగోదావరి, బాపట్ల, కాకినాడ, చిత్తూరు, ఏలూరు.
జనరల్: నెల్లూరు, అన్నమయ్య, మార్కాపురం, నంద్యాల, శ్రీసత్యసాయి, పశ్చిమగోదావరి, వైఎస్ఆర్ కడప.

2.2 కిలోమీటర్ల నాలుగు లేన్ల రహదారి

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. నెల్లూరు జిల్లావో ఎన్‌హెచ్-67 నుంచి ఆత్మకూరు బైపాస్ వరకు రూ. 8.91 కోట్ల వ్యయంతో నిర్మించిన నాలుగు లైన్ల రహదారిని ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. 2.2 కిలోమీటర్ల మేర ఆధునిక హంగులతో రూపుదిద్దుకున్న ఈ రహదారికి వాయుపుత్ర మార్గ్‌గా నామకరణం చేసినట్లు వెల్లడించారు. ఆత్మకూరు ప్రజల చిరకాల స్వప్నమైన ఈ రహదారి విస్తరణ పనులు సాకారం కావడం సంతోషకరమన్నారు. ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యాలు కల్పించడంతో పాటు, ట్రాఫిక్ సమస్యలను తగ్గించి, ఈ ప్రాంత అభివృద్ధికి మరింత ఊతమిచ్చేందుకు రహదారి ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ రహదారి సమీపంలోని ఆలయంలో 50 అడుగుల ఎత్తైన ఆంజనేయస్వామి విగ్రహం కొలువై ఉందని, ఈ విగ్రహం ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని, రహదారికి వాయుపుత్ర మార్గ్ అని నామకరణం చేస్తున్నట్లు పవన్ ప్రకటించారు. “రోడ్డుకు సంబంధించిన విషయం మా దృష్టికి రాగానే, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా రూ.8.91 కోట్ల వ్యయంతో రోడ్డు పనులను చేపట్టాం. అలాగే, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా రూ.6.31 లక్షల వ్యయంతో మొత్తం 2.2 కిలోమీటర్ల పొడవునా నాలుగు రోడ్ల విస్తరణ పనులను కూడా చేపట్టాం” - పవన్ కల్యాణ్,ఉప ముఖ్యమంత్రి

గ్రామీణ రహదారులను బలోపేతం చేసేందుకు పల్లె పండుగ కార్యక్రమం కింద 9 వేల కిలోమీటర్లకు పైగా సీసీ రోడ్లు నిర్మించగా, మరో 10 వేల కిలోమీటర్ల బీటీ రోడ్ల మంజూరు చేశామని పవన్ తెలిపారు. పల్లె పండుగ 3.0 కార్యక్రమం ద్వారా మరో 6 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు, 9,500 కిలోమీటర్ల బీటీ రోడ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నుంచి పాల్గొన్న దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గారి ప్రత్యేక విజ్ఞప్తి మేరకు మరికొన్ని పనులకు పవన్ కల్యాణ్ నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.

swarna sagaram_Swarna sagaram.qxd 10/13/2026 10:05 PM Page 1

RNI : APTEL/26/A2367 OFFICE : 9440352036
SWARNA SAGARAM TELUGU DAILY
స్వర్ణసాగరం తిరుపతి తెలుగు దినపత్రిక
చిత్తూరు | నెల్లూరు | అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

సూళ్లూరుపేటలో మానవత్వం చాటుకున్న సిటీ హోం రాజా మెడికల్ కేర్ సర్వీసెస్

అపస్మారక స్థితిలో ఉన్న గుర్తుతెలియని వ్యక్తికి సకాలంలో సహాయం.. అభినందించిన 108 సిబ్బంది

దొరవారి సత్రం,స్వర్ణ సాగరం,అక్టోబర్ 13:

సూళ్లూరుపేట నియోజకవర్గ కేంద్రంలో సిటీ హోం రాజా మెడికల్ కేర్ సర్వీసెస్‌కు చెందిన రాజా మానవత్వాన్ని చాటుకున్నారు. రోడ్డుపై అపస్మారక స్థితిలో పడి ఉన్న గుర్తుతెలియని వ్యక్తికి సహాయం అందించేందుకు ముందుకు రావడం స్థానికుల ప్రశంసలు అందుకుంది.వివరాల్లోకి వెళితే.. బస్టాండ్ సమీపంలోని రహదారి పక్కన ఓ గుర్తుతెలియని వ్యక్తి హఠాత్తుగా కిందపడి స్పృహ కోల్పోయిన స్థితిలో ఉన్నాడు. అటుగా వెళ్తున్న పలువురు గమనించినప్పటికీ, ఎవరూ దగ్గరకు వెళ్లి సహాయం చేయకపోవడంతో పరిస్థితి ఆందోళనకరంగా

మారింది.ఇంతలో అక్కడికి చేరుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది, స్పృహలో లేని వ్యక్తిని పలుమార్లు పిలిచారు. కొద్దిసేపటి తర్వాత అతను కళ్లు తెరవడంతో, సిబ్బంది వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ సమయంలో సిటీ హోం రాజా మెడికల్ కేర్ సర్వీసెస్‌కు చెందిన రాజా చేసిన సేవలను 108 అంబులెన్స్ పైలట్ అభినందించినట్లు తెలిసింది. నర్సింగ్ కోర్సు ద్వారా పొందిన విద్య ప్రజలకు ఉపయోగపడేలా సేవలందించడం అభినందనీయమని పేర్కొన్నారు. సమాజంలో రాజా వంటి యువకులు ముందుకు వచ్చి ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం ఎంతో ప్రాముఖ్యమని ప్రశంసించారు.ఈ ఘటనను గమనించిన స్థానికులు సైతం రాజా సేవా దృక్పథాన్ని అభినందించారు. ఆపదలో ఉన్నవారికి సమయానికి అందించే చిన్న సహాయం కూడా ఒక ప్రాణాన్ని కాపాడే అవకాశం ఉందని ఈ ఘటన మరోసారి గుర్తుచేసింది.

అంతర్జాతీయ విపత్తు నివారణ దినోత్సవం

బంగారుపాలెం,స్వర్ణసాగరం,అక్టోబర్ 13

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారు పాళ్యం టౌన్ లోని విజ్ఞాన్ జూనియర్ కాలేజీ నందు చిత్తూరు మై భారత్ చీఖ సహ కారంతో బంగారుపాళ్యం మండల గ్రేడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్. శేషాద్రి ఆధ్వర్యంలో అంతర్జాతీయ విపత్తు నివారణ దినోచ్ఛ వము పై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన జరపడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రేడ్స్ సంస్థ అధ్యక్షులు డాక్టర్ శేషాద్రి మాట్లాడుతూ విపత్తు సంబవించునప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అని మరియు మొన్న నేపాల్ లో జరిగిన వరద బురద బీబచ్ఛము లో కొన్ని వేల మంది చనిపోయారని ఇండ్లు కొట్టుకుపోయాయని చాలా మంది నిరాశ్రయులు అయ్యారని తెలియ చేస్తు మన రాష్ట్రంలో ఎలినో ప్రభావంతో వర్షలు లేక ఎండలు ఎక్కువై కరువు ఏర్పడింది,దీని ప్రభావంతో పంటలకు పశువులకు నీరు లేక కరువు ఏర్పడింది అని తెలిపారు.అల్లాగే కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ గిరిబాబు మాట్లాడుతూ విద్యార్థులు ఈరోజు విపత్తు గురించి తెలుసుకొని ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, విరివిగా గ్రామాలో మొక్కలు నాటాలని పర్యావరణాన్ని పరిరచ్ఛిశీచుకో వాలిని తెలిపారు.అలాగే కాలేజీ కరెస్పాండంట్ లోకేష్ మాట్లాడుతూ మన కాలేజీ లో గ్రేడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ శేషాద్రి అనేక సేవా, అవగాహన కార్యక్రమాలు చేస్తుంటారని వారికి మా కాలేజీ తరుపున ధన్యవాదములు తెలుపారు అనంతరం విద్యార్థిని విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.గ్రేడ్స్ సంస్థ సిబ్బంది దొరబాబు, కాలేజీ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

శ్రీ ఆములూరమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రి వేడుకలు

గుడ్లూరు కుటుంబం ఆధ్వర్యంలో గాయత్రి అలంకారంలో విశిష్ట పూజలు

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం అక్టోబర్ 13

మండలం లోని సౌత్ ఆములూరు శక్తి స్వరూపిణి గ్రామ దేవత శ్రీ ఆములూరుఅమ్మ దేవస్థానంలో దేవి శరన్నవరాత్రులలో భాగంగా మూడవరోజుగాయత్రీ దేవి అలంకరణలో భాగంగా మంగళవారం గుడ్లూరు కుటుంబీకు లుఉభయకర్తలుగావ్యవహరించారు.పూజా కార్యక్రమంలో పాటు అన్నదాన వితరణ లో వెయ్యి మందికి పైగాభక్తులు పాల్గొన్నారు.అమ్మవారిని దర్శించుకునే క్రమంలో సర్వేపల్లి నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి టిడిపి నేతలు బొమ్మి సురేంద్రకోడూరు శ్రీనివాసుల రెడ్డి ఉన్నారు.అమ్మవారి ప్రాధాన్యతను పూజా కార్యక్రమాలను అమ్మవారి శక్తిని గురించి గుడ్లూరు రవిచంద్రచావా కోటయ్య నాయుడు వివరించారుఈ వేడుకల్లో గుడ్లూరు కుటుంబీకులు వెంకయ్య నాయుడు రవిచంద్ర గోపాల్ నాయుడు శ్రీధర్ నాయుడు మోహన్ నాయుడుమద్దినగోపాల్ నాయుడుదామోదర్ నాయుడువల్లభనేని పార్థసారథి వెంకటేశ్వర ప్రసాద్ పశుపతితో పాటు అధిక సంఖ్యలో కుటుంబీకులు బంధుమిత్రులు పాల్గొన్నారు

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జంగారెడ్డిగూడెం (పట్టణం) నాయకుల అంతర్గత సమావేశం

జంగారెడ్డిగూడెం స్వర్ణ సాగరం ప్రతినిధి అశోక్

జంగారెడ్డిగూడెం పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల అంతర్గత సమావేశం శీ మకుర్తి శ్రీనివాసరావు కార్యాలయం వద్ద,పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్పూరం గవరయ్య గుప్తా అధ్యక్షతన జరిగింది,ఈ అంతర్గత వైయస్సార్సీపి సమావేశానికి ముఖ్య అతిథులుగా చింతలపూడి నియోజకవర్గ ఇన్చార్జ్ కంభం విజయరాజు మచిలీపట్నం పార్లమెంటు పరిశీలకులు జెట్టి గురునాథరావు పాల్గొన్నారు,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వివిఆర్ చౌదరి పాల్గొన్నారు,ఈ సమావేశంలో జంగారెడ్డిగూడెం మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిల ఆశావహుల వివరాలు తెలుసుకున్నారు, జంగారెడ్డిగూడెం మున్సిపల్ పరిధిలో వైయస్సార్సీ పార్టీ అభివృద్ధిపై చర్చించారు మాట్లాడిన ఆశావహులందరూ జగన్మోహన్ రెడ్డి నిర్ణయానికి కట్టుబడి ఉంటామని విజయ రాజుకి జెట్టి గురునాథరావు కి తెలియజేశారు,ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు,యువ నాయకులు జెట్టి సత్య ఆదిత్య,మాజీ జెడ్పిటిసి సభ్యులు ముప్పిడి శ్రీనివాసరావు,శీమకుర్తి శ్రీనివాసరావు,సాయి, కుక్కల ధర్మరాజు, అయినాల రమణ మూర్తి, ఐజి, చనమాల శ్రీను, మేక సింహాద్రి,ముప్పిడి వీరాంజనేయులు,బంగారు లక్ష్మణరావు,తల్లాడ శ్రీను,వందనపు వెంకటేశ్వరరావు,గోడపాటి రాధాకృష్ణ,భావన ఋషి, అక్బర్,తాడేపల్లి ఉమా, కనుమూరి లావణ్య, బోను రాధిక, ధారా రవి, కెమిశెట్టి మల్లిబాబు, కాసర బన్నీ, కాసర శేషారెడ్డి, నీకూరి కిషోర్, ఉగ్గం ప్రసాద్, సంకు సురేష్, నేలపాల అనిల్, మొగిలినీడి, తదితర నాయకులు పాల్గొన్నారు.

నంద్యాల జిల్లా లో పర్యటించిన చెంచులక్ష్మి పరియోజన నేత

నెల్లూరు స్వర్ణ సాగరం అక్టోబర్ 13

నెల్లూరు జిల్లాకు చెందిన చెంచులక్ష్మి పరియోజన నేత పొట్లూరి శ్రీనివాసులు మహానంది మండలం లోని చెంచులక్ష్మి చెంచుగూడెంలో పర్యటించారు మరియు మోపూరు వెంకటేశ్వర్లు. ఈ పర్యటనలో నంద్యాలలో ఉన్న పూర్వ ధర్మ జాగరణ కార్యకర్త రాంప్రసాద్ ఆయన వెంట ఉండి చెంచుగూడెం పర్యటనకు తీసుకొని వెళ్లి మండలంలో చెంచులు అనుభవిస్తున్న దుర్భరమైన జీవితాలను చూపించడం జరిగింది ఈ చెంచుగూడెంలో సుమారు 70 కుటుంబాలు చెంచులు గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారు వారి గూడెంనకు సరైన అప్రోచ్ రోడ్డు లేనందువలన చెంచు గిరిజన బాల బాలికలు చదువుకు దూరమై సమాజంలో అతి

దుర్భరమైన పరిస్థితులలో జీవిస్తున్నారని వారికి ఇండ్ల స్థలాలు కేటాయించలేదని పక్కా గృహాలు నిర్మాణం జరగలేదని వారు నివసిస్తున్న ప్రాంతంలో కరెంటు సౌకర్యం లేక చీకటిలో పాముల మధ్య విష జంతువుల మధ్య చెంచులు జీవిస్తున్నారని ఆయన ఆవేదన తెలియజేసినారు ఆ చెంచుగూడెంలో ఐదు సంవత్సరములలోపు పిల్లలు రెండు కిలోమీటర్లు నడిచి మహానందిలో ఉన్న అంగనవాడి కేంద్రానికి పోవలసిన దుస్థితిలో ఉన్నారని అందువలన పసితనము నుండి చెంచు గిరిజన బాల బాలికలు చదువుకు దూరమై సమాజానికి భారంగా జీవిస్తున్నారు అందువలన అధికారులు స్పందించి చెంచుగూడెంలో వెంటనే కరెంటు వసతి మంచినీటి వసతి పక్కా గృహాల నిర్మాణము అంగన్వాడి కేంద్రం మెయిన్ రోడ్డు నుండి చెంచుగూడెం వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేసి గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా జిల్లా అధికారులకు ట్రైబల్ వెల్ఫేర్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

రాజకీయ ఉద్దండులు...

-మోడీ, చంద్రబాబు కలయిక తోనే రాష్ట్ర అభివృద్ధి...

-చిత్తూరు టిడిపి ప్రత్యేక ఆహ్వానితులు

-బోడపాటి లోకనాధనాయుడు

శ్రీరంరాజపురం:స్వర్ణ సాగరం:అక్టోబర్ 13:

రానున్న స్థానిక ఎన్నికల్లో టిడిపి పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త, నేతలు పనిచేయాల్సి ఉంటుందని, అలాగేఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు తోనే సాధ్యమనే విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని చిత్తూరు టిడిపి జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు బోడపాటి లోకనాథంనాయుడు తెలిపారు. మండలంలోని మంగళవారం స్థానిక విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అమరావతి సభ లో ప్రధానమంత్రి మోడీ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా చంద్రబాబు చేసిన అభివృద్ధి గురించి ప్రస్తావించడం ఎంతో గర్వకారణం అన్నారు. ప్రధాని చంద్రబాబు చేసిన అభివృద్ధి గురించి చెప్పడం అంత ఆషామాషీ కాదన్నారు. ఇకపై రాష్ట్ర అభివృద్ధి ఒక చంద్రబాబుతోని సుసాధ్యమని తెలిపారు. రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, రాష్ట్ర అధికారంలో కూటమి ప్రభుత్వం దూసుకుపోతుందన్నారు.

సమర్థతకు పట్టం కట్టండి... రానున్న స్థానిక ఎన్నికల్లో... రాష్ట్ర అభివృద్ధికి విశేష కృషిచేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మరింత తోడుగా నిలవాలన్నారు. స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించడానికి ప్రతి నేత, ప్రతి కార్యకర్త ఒక సైనికుడు లాగా పని చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎన్నికల్లో పోటీ చేయడానికి పార్టీ అభ్యర్థులలో పలువురు ఆశావహులు ఉండవచ్చన్నారు. సీట్ల కేటాయింపులో కార్యకర్తల, నేతల సూచన మేరకే ఎంపిక జరగడానికి నియోజకవర్గ ఎమ్మెల్యేతో కలిసి నిర్ణయిస్తామన్నారు. పార్టీలో అసమ్మతులు మాని, విజయానికి ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని కోరారు.

గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతి

స్వర్ణ సాగరం పూతలపట్టు అక్టోబర్ 13

పూతలపట్టు మండల కేంద్రంలో హమాలీగా పనిచేస్తున్న రఫీ (48) తన సొంత పని నిమిత్తం పీలేరు కు వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పంచనామా నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గిరిజన బాలికలకు బ్యాంకు కోచింగ్

నెల్లూరు స్వర్ణ సాగరం అక్టోబర్ 13

యానాదుల హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టి రాపూరి వెంకటేశ్వర్లు రిటైర్డ్ ఆల్ ఇండియా రేడియో డైరెక్టర్ జనరల్ న్యూఢిల్లీ వారు అందించిన ఆర్థిక సహాయముతో నంద్యాల శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్లో చేరిన గిరిజన బాలికలు కోవూరు అమరావతి, యాకసిరి సరిత పొట్లూరి చరిత గిరిజన బాలికల తల్లిదండ్రులను కూడా నంద్యాలకు తీసుకొని వెళ్లి బ్యాంకు కోచింగ్ సెంటర్లో యానాదుల హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ కార్యదర్శి పొట్లూరి శ్రీనివాసులు ఆధ్వర్యంలో చేర్పించారు. ఈ కార్యక్రమంలో గిరిజనసేవా సంఘం కార్యదర్శి మరియు సింహపురి వైద్య సేవ సమితి జయభారత్ హాస్పిటల్ ట్రైబల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మోపూరు వెంకటేశ్వర్లు ఉన్నారు

అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయం..

ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్

ఏలూరు,స్వర్ణ సాగరం ప్రతినిధి అశోక్

జిల్లా అభివృద్ధి కోసం తాను, ఎమ్మెల్యేలు కలిసికట్టుగా కృషి చేస్తున్నామన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్.

మంగళవారం ఏలూరు నగరంలో పలు చోట్ల సీసీ రోడ్ల శంకుస్థాపనలలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు,ముందుగా ఉదయం ఏలూరు మాదేపల్లి ఇందిరమ్మ కాలనీలో 40లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు శంకుస్థాపనలో ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి)హాకలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు,అనంతరం ఏలూరు 18వ డివిజన్ వంగయగూడెంలో 1 కోటి 20 లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలోనూ, ఏలూరు 19వ డివిజన్ బుర్రాయిగూడెంలో 80 లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలోనూ ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే బడేటి చంటితోనూ కలిసి పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ,నిరంతరం అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు, ఈ అభివృద్ధి కొనసాగాలంటే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల అభ్యర్థులను గెలిపించాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు.

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతే గ్రామాల్లో అభివృద్ధి పనులు

ఎంపీ పుట్టా మహేష్ కుమార్

ఏలూరు,స్వర్ణ సాగరం ప్రతినిధి అశోక్

గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన రోడ్లను కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి చేసుకోగలుగుతున్నామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చెప్పారు, నూజివీడు నియోజకవర్గంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మంగళవారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు,మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఆగిరిపల్లి మండలంహాఅడవినెక్కలం గ్రామం చేరుకున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్హారూ.20 లక్షలతో నిర్మించనున్న ఎస్సీ

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి మంత్రి కొలుసు పార్థసారథితో కలిసి శంకుస్థాపన చేశారు, అనంతరం తోటపల్లి గ్రామంలో 1 కోటి 20 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణం,20 లక్షల వ్యయంతో అభివృద్ధి చేస్తున్న స్మశాన వాటిక పనులకు, రూ.25 లక్షల వ్యయంతో నిర్మించే వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు మంత్రి పార్థసారథి తో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శంకుస్థాపన నిర్వహించారు,ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు,ప్రజల నుద్దేశించి మాట్లాడుతూ,కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని గ్రామాలలో రోడ్ల నిర్మాణం చేపట్టామని, కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ప్రజలంతా మద్దతుగా నిలవాలని కోరారు.

చింతలపూడిలో భారీగా అక్రమ రేషన్ బియ్యం స్వాధీనం ఒకరిపై కేసు నమోదు

చింతలపూడి స్వర్ణ సాగరం ప్రతినిధి అశోక్

ఏలూరు జిల్లా చింతలపూడి నగర పంచాయతీ పరిధిలో అక్రమంగా నిల్వ ఉంచిన భారీ రేషన్ బియ్యాన్ని అధికారులు పట్టుకున్నారు,విజిలెన్స్, రెవెన్యూ మరియు పౌరసరఫరాల (సివిల్ సప్లైస్) శాఖ అధికారులు సంయుక్తంగా ఈ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు,ఈ దాడుల్లో సుమారు 28 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారుఈ అక్రమ నిల్వలకు బాధ్యుడిగా గుర్తించిన వేణు అనే వ్యక్తితో పాటు పట్టుబడిన బియ్యాన్ని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు సమాచారంఘటనపై కేసు నమోదు చేసి తదు పరి విచారణ జరుపుతున్నట్లు సమాచారం,ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

సత్యవేడు జనసేన కోఆర్డినేషన్ కమిటీ సభ్యుడిగా డి. జయకిషోర్ నియామకం

జనసేన పార్టీ బలోపేతానికి, స్థానిక ఎన్నికల విజయానికి కృషి చేస్తా: డి. జయకిషోర్

స్వర్ణ సాగరం కె వి బి పురం:

సత్యవేడు అసెంబ్లీ నియోజకవర్గ స్థానిక ఎన్నికల కోఆర్డినేషన్ కమిటీ సభ్యుడిగా జనసైనికుడు డి. జయకిషోర్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా ఆయనపై నమ్మకంతో పార్టీలో మరియు ఎన్నికల కమిటీలో సముచిత స్థానం కల్పించిన జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కి డి. జయకిషోర్ హృదయపూర్వక కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు కట్టుబడి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థుల విజయం కోసం అంకితభావంతో పని చేస్తానని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి, క్షేత్రస్థాయిలో నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని ఆయన పేర్కొన్నారు.డి. జయకిషోర్‌కు కోఆర్డినేషన్ కమిటీలో చోటు దక్కడం పట్ల సత్యవేడు నియోజకవర్గ జనసైనికులు, పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీ త్రిపురాంబికాదేవిగా దర్శనమిచ్చిన జొన్నవాడ కామాక్షితాయి...

ఉభయకర్తలుగా పాటూరు నీటి సంఘాల ఉపాధ్యక్షులు శింగారెడ్డి లక్ష్మీనరసారెడ్డి జయలక్ష్మి దంపతులు.. భక్తజనసంద్రమైన పుణ్యక్షేత్రం

కోవూరు, స్వర్ణ సాగరం, అక్టోబర్ 13:

దక్షిణ భారతదేశ ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలలో ఒకటిగా విరాజిల్లుతున్న జొన్నవాడ శ్రీ మల్లికార్జునస్వామి సమేత కామాక్షితాయి అమ్మవారు శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని సోమవారం భక్తులకు దివ్య మనోహరమైన శ్రీ త్రిపురాంబికాదేవి అలంకారంలో అభయమిచ్చారు. శరన్నవరాత్రి వేడుకల వేళ ఆలయ ప్రాంగణం వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల హోరుతో మార్మోగింది. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని ప్రత్యేకంగా కొలువుతీర్చి అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారు సర్వాంగ సుందరంగా త్రిపురాంబికాదేవి రూపంలో దర్శనమివ్వడంతో భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తరించారు.

నిత్య సేవా తత్పరులు -- ఉభయకర్తలు:ఈ పవిత్ర ఆధ్యాత్మిక పర్వదినాన పూజా కార్యక్రమాలకు ఉభయకర్తలుగా తెదేపా నాయకులు, పాటూరు నీటి సంఘాల ఉపాధ్యక్షులు, జొన్నవాడ దేవస్థానం మాజీ ట్రస్టీ శింగారెడ్డి లక్ష్మీనరసారెడ్డి, జయలక్ష్మి దంపతులు వ్యవహరించారు. శింగారెడ్డి లక్ష్మీనరసారెడ్డి దంపతులు గతంలో దేవస్థానం మాజీ ట్రస్టీగా అత్యంత నిబద్ధతతో, అంకితభావంతో సేవలు అందించారు. ఆలయ సర్వతోముఖాభివృద్ధికి వారు చేసిన కృషి మరువలేనిది. నిత్యం అమ్మవారి సేవలో తరిస్తూ, ఆధ్యాత్మిక కార్యక్రమాలలో ముందుండే ఈ దంపతులు స్థానిక భక్తులకు ఎప్పుడూ ఆదర్శంగా నిలుస్తున్నారు. దీంతోపాటు కోవూరు మండలంలోని గంగవరం గ్రామంలో శ్రీ శివరామకృష్ణుల దేవస్థానం శింగారెడ్డి లక్ష్మీనరసారెడ్డి ఆధ్వర్యంలో శరవేగంగా నిర్మిస్తున్నారు.

తుంబకుప్పం పి హెచ్ సి నెలవారీ ఆశ డే సమావేశం

బంగారుపాళ్యం,స్వర్ణసాగరం,అక్టోబర్ 13

బంగారుపాళ్యం మండల పరిధిలోని తుంబకుప్పం పి హెచ్ సి నందు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లోహిత్ చెంగల్ రాయన్ ఆధ్వర్యంలో నెలవారీ ఆశ డే సమావేశం నిర్వహించారు డాక్టర్ లోహిత్ మాట్లాడుతూ బాల్య వివాహం లు అరికట్టాలని , నీటి ద్వారా వ్యాపించే జబ్బులు,తెఫా యిడ్, వాంతులు, విరోచనాలు, ఫీవర్స్, అరికట్టాలి, లెప్ర సి, సర్వే, కేసీడీ సర్వే, వేగవంతం చేయాలని డాక్టర్ లోహిత్ స్టాఫ్ కి చెప్పారు. డాక్టర్ రమేష్ మాట్లాడుతూ ప్రజలకి అందుబాటులో ఉండి వైద్యాసేవలు అందిచాలని చెప్పారు. ప్రతి ఒక్క రు విలేజ్ హెల్త్ క్లినిక్స్ లో ఉద యం 9 నుండి ఈవినింగ్ 4 వరకు ఉండి సర్వీసెస్ ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సూపర్ వైసర్ యు.వై.ఏస్. హరికృష్ణ,ఆముద,హెల్త్ అసిస్టెంట్స్,శరత్ కుమార్, సెల్వ, సుబ్రహ్మణ్యం,సి హెచ్ ఓలు,ఏ ఎన్ ఎం లు , ఆశ వర్కర్ లు పాల్గొన్నారు

కోకో, కొబ్బరి ఉత్పత్తుల పరిశ్రమలతో స్థానికంగా ఉపాధి ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

ఏలూరు,స్వర్ణ సాగరం ప్రతినిధి అశోక్

యువత ఉద్యోగాలపైనే కాకుండా, పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు ప్రయత్నించాలన్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, మంగళవారం పామాయిల్, కొబ్బరి, కోకో పంటలలో ఆధునిక సాగు పద్ధతులపై విజయరాయి ఉద్యాన పరిశోధన కేంద్రంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ,కోకో, కొబ్బరి పంటల బోర్డులను ఈ ప్రాంతంలో పెట్టాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం కేంద్రంలోని మంత్రులు,అధికారులతో మాట్లాడి ప్రయత్నిస్తానని ప్రకటించారు,పామాయిల్హాపంటకు మంచి భవిష్యత్తు ఉందన్న ఎంపీ, పామాయిల్ పంటపై దిగుమతి సుంకం పెంచి, రైతులను ఆదుకునేందుకు గత ఏడాది తాను కేంద్రం మంత్రులతో, అధికారులతో మాట్లాడి ఒప్పించిన విషయాన్ని గుర్తు చేశారు. దీనితో గత ఏడాది నుంచి మార్కెట్ లో ఆయిల్ పామ్ రైతులకు మంచి ధర

లభిస్తోందని, ఇది తనకు ఎంతో సంతృప్తిని కలిగిస్తోందని చెప్పారు,రైతుల కుటుంబాల నుంచి పారిశ్రామికవేత్తలు తయారు కావాలని కోరారు, రైతుల కుటుంబాలలో చదువుకున్న యువత వేరే దేశాలకు వెళ్ళి ఉద్యోగాల కోసం ప్రయత్నించే బదులు తమ ప్రాంతాల్లోనే సొంతంగా పరిశ్రమలు పెట్టి ఇతరులకు ఉపాధి కల్పిస్తూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని తన అభిమతం అని తెలిపారు, ఆఫ్రికా దేశాలలో పండే కోకో పంటను దిగుమతి చేసుకుని స్విట్జర్లాండ్, బ్రెజిల్ వంటి దేశాలు ప్రపంచమంతటికీ చాక్లెట్లను ఎగుమతి చేస్తున్నాయన్నారు,కోకో, కొబ్బరి వంటి ఉత్పత్తులతో చాక్లెట్స్ తయారీ వంటి పరిశ్రమలు ఏలూరు ప్రాంతంలో కూడా పెట్టేందుకు మంచి అవకాశం ఉందన్న ఎంపీ, ఈ అవకాశాలపై యువత దృష్టి సారించాలని సూచించారు,ఉద్యాన శాఖ శాస్త్రవేత్తలు, అధికారులు రైతుల అవసరాలను గుర్తించి వాటికి అనుగుణంగా పరిశోధనలపై దృష్టి పెట్టాల్సి ఉందన్నారు,కోకో, కొబ్బరి,పామాయిల్ వంటి పంటలకు భీమా సౌకర్యం లేదనే విషయాన్ని, రైతులకు బ్యాంకుల నుంచి లోన్లు ఇచ్చే సమయంలో వయసు అడ్డంకిగా చూపుతున్నారనే విషయాన్ని సాగర్ అనే రైతు ఎంపీ దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్,సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్,ఉద్యాన విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ధనుంజయరావు, ఉద్యాన పరిశోధనా కేంద్రానికి చెందిన శాస్త్రవేత్తలు, అధికారులు పాల్గొన్నారు.

అన్నపూర్ణాదేవి అలంకారంలో ఏర్పేడు ఎల్లమ్మ దర్శనం



స్వర్ణసాగరం ఏర్పేడు, అక్టోబర్ 13:

స్థానిక మండల కేంద్రంలో వెలసిన గ్రామదేవత శ్రీ ఎల్లమ్మ తల్లి దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీ అన్నపూర్ణాదేవి దివ్య అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని రంగురంగుల పుష్పాలు, విద్యుద్దీపాలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు.ఉదయం నుంచే ఆలయ అర్చకులు అమ్మవారికి విశేష పంచామృతాభిషేకాలు, కుంకుమార్చనలు, సహస్రనామార్చనలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సకల జీవుల ఆకలి తీర్చే సాక్షాత్తు అన్నపూర్ణాదేవి స్వరూపంలో ఎల్లమ్మ తల్లి సర్వాభరణ భూషితురాలై దర్శనమివ్వడంతో భక్తులు భక్తిపారవశ్యంతో దర్శించుకున్నారు. ఏర్పేడుతో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు తరలివచ్చి కొబ్బరికాయలు కొట్టి, దీపారాధనలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.

సరస్వతికండ్రిగలో పాలమానమ్మ ఆలయ నిర్మాణ పనుల పరిశీలన

స్వర్ణ సాగరం ఏర్పేడు :-

శ్రీవాణి ట్రస్ట్ ద్వారా మంజూరైన సరస్వతికండ్రిగ గ్రామదేవత పాలమానమ్మ ఆలయ నిర్మాణ పనులను శ్రీవాణి ట్రస్ట్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ గోపురం, మండపం స్లాబు పనులు పూర్తయిన అనంతరం మొదటి విడత బిల్లులు సకాలంలో విడుదలయ్యేలా ఉన్నతాధికారులకు తెలియజేసి సహకరిస్తామని ఆయన గ్రామస్థులకు తెలిపారు.ఆలయ నిర్మాణానికి సంబంధించిన బిల్లుల ప్రక్రియను పూర్తి చేసిన అనంతరం ప్రహరీ గోడ నిర్మాణ పనులను ప్రారంభిద్దామని గ్రామస్థులకు సూచించారు. ఆలయ అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చిన అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనుకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవములు మూడవ రోజు మూలవిరాట్టు అమ్మవావరికి చందన అలంకారం

బంగారుపాళ్యం,స్వర్ణసాగరం,అక్టోబర్ 13

శ్రీ కామాక్షి సమేత శ్రీ మొగిలీశ్వర స్వామి దేవస్థానము నందు శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవములు మంగళవారం సాయంత్రం కామాక్షి దేవి అమ్మవారికి ఉదయం అభిషేకం, అలంకరణ, మహా దీపారాధన నిర్వహించడం జరిగినది అనంతరం శ్రీ మొగిలీశ్వర స్వామి వారికి అభిషేకం,అలంకరణ, మహా దీపారాధన చేయడం జరిగినద సాయంత్రము అమ్మవారికి కుంకుమార్చన,ధూపదీప నైవేద్యములతో మహాదీపారాధన కార్యక్రమం చేపట్టడం జరిగినది నవరాత్రి ఉత్సవమునకు ఉభయ దారులుగా బి.జనార్ధన్ నలగాంపల్లి వారి కుటుంబ సభ్యులు మరియు ఎన్ పి .రాధాకృష్ణ బంగారుపాళ్యం వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు వీరికి వేద మంత్రాలతో ఆశీర్వదించి ప్రసాదం ఇవ్వడం జరిగినది, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు ఆలయ అర్చకులు, సిబ్బంది .గ్రామ

వికృతమాల చెరువు ఎఫ్‌టీఎల్ భూమిలో ప్రైవేట్ వెంచరా?

ఆక్రమణలపై అఖిలపక్ష రైతు సంఘాల ఆగ్రహం

స్వర్ణ సాగరం ఏర్పేడు అక్టోబరు 13,

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం వికృతమాల రెవెన్యూ పరిధిలోని సుమారు 240 ఎకరాల విస్తీర్ణం కలిగిన వికృతమాల చెరువులో ఎఫ్‌టీఎల్ పరిధిలోని సుమారు 12 ఎకరాల భూమిని ప్రైవేట్ వెంచర్‌గా మార్చడంపై అఖిలపక్ష రైతు సంఘాల జిల్లా నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చర్య 2006లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు విరుద్ధమని వారు ఆరోపించారు.మంగళవారం అఖిలపక్ష రైతు సంఘాల నాయకులు వికృతమాల చెరువు వద్దకు చేరుకుని, ఎఫ్‌టీఎల్

పరిధిలో ఉన్నట్లు ఆరోపిస్తున్న భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వికృతమాల చెరువు సుమారు వెయ్యి ఎకరాల ఆయకట్టుకు ఆధారంగా ఉండటంతో పాటు వికృతమాల, పాపానాయుడుపేట, మర్రిమంద, గోవిందవరం, మునగలపాలెం గ్రామాల్లోని చెరువులకు నీరు అందిస్తోందని తెలిపారు.ఎఫ్‌టీఎల్ పరిధిలోని భూమికి ఓ వ్యక్తికి మిలిటరీ పట్టా ఉందని అధికారులు పేర్కొనడం పలు అనుమానాలకు తావిస్తోందని అన్నారు. జిల్లా కలెక్టర్, ఎమ్మార్వో, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు.అధికారులు స్పందించకపోతే ఐదు గ్రామాల రైతులను కలుపుకుని అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘాల జిల్లా నాయకులు హేమలత, రామనాయుడు, వెంకయ్య, రంగయ్య, మునికృష్ణయ్య, ఆర్. మోహన్‌నాయుడు, కాంగ్రెస్ నాయకులు మాగంటి గోపాల్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, హేమాద్రి తదితరులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

వైభవంగా ఫాతిమా మాత పుణ్యక్షేత్ర వార్షికోత్సవ వేడుకలు

ఆకర్షణగా నిలిచిన చప్పరం ఉత్సవం

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం అక్టోబర్ 13

మండలంలోనికామాక్షి నగర్ లో ఫాతిమా మాత దివ్య పుణ్యక్షేత్రంలో మంగళవారంమరియమాతవార్షికోత్సవ వేడుకలుచర్చి విచారణ గురువులు గుడిపల్లి దేవ సహాయం స్ఫూర్తితోవైభవంగా నిర్వహించారు.ఈ వార్షికోత్సవ వేడుకలకు నెల్లూరు పీఠాధిపతిఎండి ప్రకాశం ముఖ్య అతిథిగా విచ్చేసి మరియమాత విశిష్టతను వివరించారు .భక్తుల కోరికలను నెరవేరుస్తూలోక హితం కోసం ఆమె సందేశాలు సమాజానికి ఆమె సందేశం స్ఫూర్తిని కలిగిస్తున్నట్లు వివరించారు.మరియమాతచప్పరం ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా స్థానిక ఐ టి డి పి మండల అధ్యక్షులు కమతం నాగేంద్రబాబు ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొని మాట్లాడుతూ మాట్లాడుతూ ఈ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కుటుంబం మరియమాత ఆశీస్సులతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని మరియమాతను ప్రార్థించినట్లు తెలిపారు.ఈచప్పరం వేడుకల్లోఫాతిమా చర్చ్ భక్తులు పాల్గొన్నారుఈ కార్యక్రమంలో విచారణ గురువులు చర్చ్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

వైయస్సార్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన కిషోర్ కుమార్ రెడ్డి

బంగారుపాలెం,స్వర్ణ సాగరం,అక్టోబర్ 13

మంగళవారం విజయవాడలోని తాడేపల్లి లో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన వైఎస్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర స్థాయి సమావేశానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా సంయుక్త కార్యదర్శి కిషోర్ కుమార్ రెడ్డి హాజరై వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనుబంధ విభాగాల అధ్యక్షులు ఆలూరి సాంబశివారెడ్డి లీగల్ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ రెడ్డి పార్టీ కార్యదర్శి ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి రాష్ట్ర సోషల్ మీడియా అధ్యక్షులు దొడ్డి రెడ్డి అంజిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసారు ఈ సందర్భంగా కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ సోషల్ మీడియా విభాగం బలోపేతం పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం సోషల్ మీడియా ద్వారా ప్రజా సమస్యలను ప్రస్తావించడం వంటి అంశాలపై రాష్ట్రస్థాయి సమావేశం నిర్వహించబడిందని కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో పార్టీ సోషల్ మీడియా విభాగానికి చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

అన్నపూర్ణాదేవి... అలంకారంలో ఆరిమాని గంగమ్మ తల్లి

శ్రీరంగరాజపురం :స్వర్ణ సాగరం:అక్టోబర్ 13:

ఎస్ ఆర్ పురం మండలం తయ్యూరు పాయకట్టు ఇలవేల్పు శ్రీ ఆరిమాని గంగమ్మ తల్లి దసరా ఉత్సవాలు మూడవ రోజు వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వెంకట చలపతి ఆచార్యులు అమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొల్పి సుగంధ ద్రవ్యాలతో అభిషేకించి అన్నపూర్ణాదేవిగా అలంకారంలో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం పంపించారు. అంతకు ముందుగా అమ్మవారి యాగశాలలో అన్నపూర్ణాదేవి మంగళహారతి, అన్నపూర్ణాదేవి విశేష పూజ మహాభిషేకం , అన్నపూర్ణాదేవి హోమం, వేద పండితులు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.రాత్రి అన్నపూర్ణాదేవి గా అమ్మవారు పురవీధులు ఊరేగారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జలంధర్ నాయుడు వైస్ చైర్మన్ వెంకటరామయ్య, ఆలయ ఈవో వెంకట రాయల్,ఆలయ ప్రధాన అర్చకులు వెంకటాచలపతి ఆచార్యులు ,రాజేంద్రన్, కమిటీ సభ్యులు నీలమ్మ, గురవయ్య, అమృత చందు, జయలక్ష్మి, రాజేశ్వరి ,పాయకట్టు పెద్దలు , పైనేని ధనుంజయ నాయుడు, సిద్దయ్య శెట్టి, బాలాజీ నాయుడు,పాయకట్టు ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎంపీటీసీ గ్రామపంచాయతీల రిజర్వేషన్లలో టిడిపి

"ఎస్ సి" యువతకు అవకాశం కల్పించాలి

సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చొరవ చూపాలి

తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం అక్టోబర్ 13

రానున్న ఎంపీటీసీ గ్రామపంచాయతీలఎస్ సి రిజర్వేషన్లలోటిడిపిలో క్రమశిక్షణగా పని చేస్తూ పార్టీకి విధేయులుగా ఉన్న విద్యావంతు లైన యువకులకుఅవకాశం కల్పిస్తేఆయా పదవులకు గుర్తింపు తెస్తారన్న అభిప్రాయం ఆయా వర్గాల నుంచి వినవస్తుందివీరిలో కమతం నాగేంద్రబాబుఇంగిలాల చైతన్య కుమార్ఇంగిలాల విశ్వేశ్వర్ఊటుకూరు అవినాష్తాళ్లూరు జీవరత్నం చింతా సుమన్ దారా వెంకటేశ్వర్లుపైనం కోటేశ్వరరావుఉన్నారు.టిడిపి అధిష్టానం వీరి విషయంలో చొరవ చూపి అవకాశంకల్పిస్తే ఆయా పదవులకు రాణింపుతెస్తారన్న అభిప్రాయం సర్వత్ర వినవొస్తుంది

రాగిమానుపెంట గ్రామం లో ఘనంగా అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ

బంగారుపాళ్యం,స్వర్ణసాగరం,అక్టోబరు 13

చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం రాగిమానుపెంట గ్రామంలో కీర్తిశేషులు బొమ్మసముద్రం కన్నయ్య మనవడు బిఎమ్ ఎస్ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్, ఫౌండర్ బొమ్మసముద్రం మదన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని మంగళవారం సాయంత్రం మండల టిడిపి కన్వీనర్ ఎన్.పి.ధరణి ప్రసాద్,ఎన్.పి.పృథ్వి,టీడీపీ నాయకులు,రాగిమానుపెంట గ్రామస్థులతో కలిసి ఆవిష్కరించారు.ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు చేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కోకా ప్రకాష్ నాయుడు,ఎన్.పి.రాధాకృష్ణ,హేమచంద్రనాయుడు,బాలక్రిష్ణ నాయుడు,నాగరాజ నాయుడు,జనార్ధన్ గౌడ్,మాజీ ఎంపిటిసి ఎన్.మునిరత్నం, ఎం ఎస్ ఫ్యాషన్స్ అధినేత బి.మోహన్,బి.కె.గిరిబాబు,ఎన్.పి.పృథ్వి యూత్ తరపున శ్యామ్, కిరణ్,బాపూజీ, సతీష్, విక్రమ్,ఆర్.కె.బాబు,గిరి రాగిమానుపెంట గ్రామస్థులు, మహిళలు,యూత్ సభ్యులు,గ్రామపెద్దలు కార్యనిర్వహకులు రాగిమానుపెంట యూత్,గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.30 సంవత్సరాల గ్రామస్తుల కలను నెరవేర్చిన బి.మదన్.

ఆంజనేయ ఆలయానికి దూర శ్రవణ యంత్రం వితరణ

దాతృత్వం చాటుకున్న ప్రవాస భారతీయులు

స్వర్ణసాగరం వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలం బాలిరెడ్డిపాళెం గ్రామంలో వెలసియున్న శ్రీ పట్టాభిరామాలయం కేంద్రంగా నడపబడుతున్న శ్రీ సీతారామధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రవాస భారతీయులు పాలవలస వేంకట సాయి కృష్ణ పూర్ణచంద్రరావు, మీనా, అశ్రిత్,అముక్త,అద్వైత్ ల కుటుంబ సభ్యుల ఆర్థిక సౌజన్యంతో తొమ్మిది వేల రూపాయల విలువచేసే దూర శ్రవణ యంత్రాన్ని కోట మండలం తిన్నెలపూడి గ్రామానికి చెందిన శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయ నిర్వాహకులు కోటయ్యకు శ్రీ పట్టాభిరామాలయం ధర్మకర్తలు,వాకాడు సొసైటీ మాజీ చైర్మన్ కొడవలూరు దామోదరరెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా దామోదరరెడ్డి మాట్లాడుతూ సీతారామధార్మిక సేవా సంస్థ అనేక సామాజిక,సేవా,ధార్మిక కార్యక్రమాలు చేస్తున్నదని అందులో భాగంగా తిన్నెలపూడిలోని ఆలయానికి ప్రతి గంటకు సమయాన్ని చెబుతూనే భగవద్గీత,దేవతల శ్లోకాలను, పాటలను అందజేసే యంత్రాన్ని దాతల ద్వారా ఇప్పించడం ముదావహమన్నారు. ఈ సందర్భంగా దాతలకు అభినందనలు తెలియజేశారు కార్యక్రమంలో శ్రీరామసేన అధ్యక్ష,కార్యదర్శులు హరీష్ రెడ్డి,శివకుమార్,రాజేష్,హరీష్, ఎగుమదిరి సుబ్రహ్మణ్యం, తిరుపతి జిల్లా అర్చక సలహా మండలి సభ్యులు దీవి అనంతాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణ దేవిగా శ్రీ వజ్రాలపురం బోయకొండ గంగమ్మ

బంగారుపాలెం,స్వర సాగరం,అక్టోబర్ 13

బంగారుపాలెం మండల పరిధిలోని శ్రీ వజ్రాలపురం బోయకొండ గంగమ్మ దేవస్థానం లో దేవి శరన్నవరాత్రి సందర్భంగా మూడవ రోజు అమ్మవారిని శ్రీ అన్నపూర్ణాదేవిగా అలంకరించిన ఆలయ అర్చకులు మొగిలప్ప భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు ఉదయదారులుగా నలగాంపల్లె గ్రామస్తులైన శ్రీ మతి బుసా ఆదిలక్ష్మి జనార్ధన్ గౌడ్,శ్రీమతి బుసా రెడ్డమ్మ నాగరాజు గౌడ్ ఉభయదారులుగా వ్యవహరించి అమ్మవారి తీర్థ ప్రసాదములు అందజేసి భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు స్వర్గీయ శ్రీమతి రాధమ్మ కృష్ణప్ప వారి కుమారులు కే పురుషోత్తం కే గోపి వారి ఆదేశాల మేరకు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు శివలింగయ్య నాగరాజ,రాజేంద్ర నాయుడు,రామ్మూర్తి నాయుడు, సుబ్బానాయుడు, శంకరయ్య,మురళి,తులసి, బాబు,వేణుగోపాల్ నాయుడు,ఆలయ మేనేజర్ మొగిలప్ప పర్యవేక్షించారు

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రారంభించిన సీసీ రోడ్ల పనులు

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో రూ.30 కోట్ల డ్రైనేజీ పనులకు శ్రీకారం

రేణిగుంట స్వర్ణ సాగరం అక్టోబర్ 13

మంగళవారం పట్టణం, మండల పరిధిలో రహదారుల అభివృద్ధికి రూ.6 కోట్ల నిధులతో చేపట్టనున్న బీటీ, సీసీ రోడ్ల నిర్మాణ పనులను నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి ప్రారంభించారు. పూజా కార్యక్రమాల అనంతరం పనులకు శ్రీకారం చుట్టారు. ఈ పనులతో ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడనున్నాయి. రేణిగుంట పంచాయతీ పరిధిలో డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధికి త్వరలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌తో కలిసి రూ.30 కోట్లతో పనులు ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్య సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. కరిమారమ్మ గుడి ప్రాంతం, తిమ్మయకుంట, ఆర్.అగ్రహారం తదితర ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధి పనులు చేపడుతుండటంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పనులను నాణ్యతతో, త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ం

అమ్మవారి నవరాత్రుల ఉత్సవాల్లో అపచారం!

ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు చెప్పులు ధరించడం చర్చనీయాంశం!

సంప్రదాయ వేడుకల్లో ఆచారాలు పాటించరా? అని భక్తుల ప్రశ్న

స్వర్ణ సాగరం,సూళ్లూరుపేట,అక్టోబర్ 13 :

శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆలయంలో భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి.ఈ నవరాత్రుల్లో ప్రతిరోజూ ఒక్కో ప్రాంతానికి చెందిన భక్తులు అమ్మవారికి చీర సమర్పించడం ఇక్కడి ఆనవాయితీ. ఇందులో భాగంగా,మన్నారుపోలూరు గ్రామానికి చెందిన భక్తులు మూడవరోజు (మంగళవారం) మేళతాళాల నడుమ,ప్రత్యేక వేడుకగా అమ్మవారికి చీర సమర్పించేందుకు తరలివచ్చారు.ఎంతో భక్తిశ్రద్ధలతో సాగిన ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్,సభ్యులు చెప్పులు ధరించి పాల్గొనడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.పవిత్రమైన ఉత్సవాల్లో ఇలా చెప్పులు వేసుకుని తిరగడం అమ్మవారికి అపచారం చేయడమేనని,ఇది తమ మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అమ్మవారి ఉత్సవాల్లో పాల్గొనే పెద్దలు సంప్రదాయాలు,ఆచారాలు పాటించక్కర్లేదా? అని భక్తులు ప్రశ్నిస్తున్నారు.సాధారణ భక్తులు ఎంతో నిష్ఠతో ఆచారాలను పాటిస్తుంటే, ఆలయ అభివృద్ధి కమిటీ బాధ్యతల్లో ఉన్నవారు అందరికీ ఆదర్శంగా ఉండాలి గానీ ఇలా వ్యవహరించడం సరికాదని భక్తులు అభిప్రాయపడుతున్నారు.

స్వచ్ఛరథానికి 3 కేజీల పొడిచెత్త ఇవ్వండి.. దసరా గిఫ్ట్ గెలుచుకోండి!

వరదయ్యపాలెం,స్వర్ణ సాగరం అక్టోబర్ 13,

పరిసరాల పరిశుభ్రతను ప్రోత్సహించడంతో పాటు ప్రజల్లో చెత్త నిర్వహణపై అవగాహన కల్పించేందుకు వరదయ్యపాలెం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా స్వచ్ఛరథానికి 3 కేజీల పొడిచెత్త అందించి, నచ్చిన సరుకును పొందడంతో పాటు దసరా కూపన్‌ను తీసుకోవాలని గ్రామపంచాయతీ ఈఓ బసిరెడ్డి ప్రజలకు సూచించారు. దసరా పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో కూపన్ పొందిన వారికి లక్కీడిప్ ద్వారా దసరా గిఫ్ట్ గెలుచుకునే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమ ఇళ్లలో పేరుకుపోయిన పొడిచెత్తను స్వచ్ఛరథానికి అందించి, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని కోరారు.పరిశుభ్రమైన గ్రామమే ఆరోగ్యకరమైన గ్రామమని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛత కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఈఓ బసిరెడ్డి పిలుపునిచ్చారు.

రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు 2027 ముప్పు

ప్రకృతి ప్రకోపించినప్పుడు ఏ ప్రభుత్వమైనా, ఎంతటి బలమైన వ్యవస్థ అయినా ఒక్కసారిగా కుదేలవుతుంది. అందులోనూ ఎల్ నినో వంటి వాతావరణ విపత్తులు పాలకులకు నిద్రలేకుండా చేసే అత్యంత క్లిష్టమైన సవాళ్లు. భూగోళం వేడెక్కడం వల్ల ఏర్పడే ఈ అనూహ్య వాతావరణ మార్పులు నేరుగా దేశ ఆర్థిక వ్యవస్థను, వ్యవసాయ రంగాలను ఛిన్నాభిన్నం చేస్తాయి. నీరు అనేది లేకపోతే మానవ జీవనమే మూగబోతుంది. తాగునీరు కరవైతే జనజీవనం అస్తవ్యస్తమవుతుంది, సాగునీరు అందకపోతే అన్నదాత కన్నీరుమున్నీరవుతాడు. ఇటు తాగు, సాగు నీటి కొరత ఏర్పడితే జల విద్యుత్ ఉత్పత్తి పూర్తిగా పడిపోయి కరెంట్ కోతలు మొదలవుతాయి. తద్వారా పారిశ్రామిక ఉత్పాదకత దెబ్బతిని, నిత్యావసరాల ధరలు చుక్కలను తాకుతాయి. ఇదొక దుర్భిక్షపు విషవలయం.ప్రస్తుతం దేశాన్ని, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలను కమ్ముకువస్తున్న ముప్పు కేవలం సాధారణ ఎల్ నినో కాదు. అంతకంటే ఎన్నో రెట్లు భీకరమైన సూపర్ ఎల్ నినో . రుతుపవనాలు చేతులెత్తేయడంతో ఈసార వర్షపాతం అంతంతమాత్రంగానే నమోదైంది. జలాశయాలు సగం కూడా నిండని దుస్థితిలో, ప్రస్తుతం అందుబాటులో ఉన్న కొద్దిపాటి నీటిని వచ్చే ఏడాది జూన్ వరకు తీవ్రమైన పొదుపుతో, అత్యంత అప్రమత్తంగా వాడుకోవాల్సిన కత్తిమీద సాములాంటి పరిస్థితి ఏర్పడింది. జలాశయాల్లో నీటి మట్టాలు అడుగంటిపోతున్న ఈ తరుణంలో పాలకులకు ఇది మునుపెన్నడూ లేని విధంగా అగ్నిపరీక్షగా మారింది.ఈ కరవు పరిస్థితుల కారణంగా రాబోయే రోజుల్లో ప్రజల్లో తీవ్రమైన అసహనం, ఆగ్రహం వ్యక్తమవడం సహజం. తాగునీరు అందక, విద్యుత్ కోట్లు పెరిగి, పంటలు ఎండిపోతున్న సమయాల్లో సగటు జీవి అగ్గిమీద గుగ్గిలమౌతాడు. ఈ సహజమైన ప్రజా అసహనాన్ని, నిరాశను పాలకులపై తిరుగుబాటుగా మలచడానికి, రాజకీయ లబ్ధి పొందడానికి ప్రతిపక్షాలు ఎప్పుడూ కాచుకుని కూర్చుంటాయి. ప్రభుత్వంపై బురదజల్లేందుకు, ప్రజలను రెచ్చగొట్టేందుకు ఇదే అదనుగా భావిస్తాయి. అయితే, రాజకీయ ప్రత్యర్థుల విమర్శలను ఎదుర్కొంటూ కేవలం పోలీసు బలంతోనో, ప్రకటనలతోనో ఈ విపత్తును నియంత్రించడం ఏ ప్రభుత్వానికైనా సాధ్యం కాదు.మరి ఈ పెనుముప్పు నుంచి గట్టెక్కాలంటే ప్రభుత్వాలు చేయాల్సింది ఏమిటి? ముందుగా పారదర్శకతతో కూడిన వాస్తవాలను ప్రజల ముందుంచాలి. ఉన్న నీటి వనరులు, విద్యుత్ లభ్యతపై ప్రతి పౌరుడికి ముందస్తు అవగాహన కల్పించాలి. నీటిని, కరెంటును ఏ విధంగా పొదుపుగా వాడుకోవాలో వివరిస్తూ ఒక ప్రజా ఉద్యమంలాంటి ప్రచారాన్ని చేపట్టాలి.



ఈ సూపర్ ఎల్ నినో విపత్తును కేవలం ప్రభుత్వ సమస్యగా కాకుండా, ఇది మనందరి ఉమ్మడి సంక్షోభం అనే భావనను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి. ప్రతి గృహం, ప్రతి రైతన్న, ప్రతి పారిశ్రామికవేత్త నీటి పొదుపులో భాగస్వామ్యులుగా మారేలా విప్లవాత్మకమైన మార్గదర్శకాలను అమలు చేయాలి.ప్రజలను ఈ విపత్తు నిర్వహణలో భాగస్వామ్యం చేసినప్పుడే ప్రభుత్వాలపై భారం తప్పుతుంది, కాస్త రిలీఫ్ దొరుకుతుంది.పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన శక్తివంతమైన ఎల్ నినో ప్రభావం, విపరీతంగా వేడెక్కుతున్న సముద్రాలు రాబోయే కాలంలో ప్రపంచ వాతావరణాన్ని తీవ్రంగా ప్రభావితం చేయనున్నాయి. ప్రపంచ వాతావరణ సంస్థ హెచ్చరికల ప్రకారం, ఈ సహజ వాతావరణ దృగ్విషయం డిసెంబర్‌లో శిఖరాగ్రానికి చేరుకుని 2027 ఫిబ్రవరి వరకు కొనసాగే అవకాశం ఉంది. గ్రీన్‌హౌస్ ఉద్గారాల వల్ల పెరిగిన ఉష్ణోగ్రతలకు తోడు ఈ ఎల్ నినో ప్రభావం తోడవడంతో 2027 అత్యంత ఉష్ణోగ్రతలు నమోదయ్యే సంవత్సరంగా మారవచ్చని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. మానవ కార్యకలాపాల వల్ల వాతావరణంలో పెరుగుతున్న గ్రీన్‌హౌస్ ఉద్గారాలు భూమిని నిరంతరం వేడెక్కిస్తున్నాయి. దీనికి తోడు ఎల్ నినో కారణంగా సముద్రాల నుండి విడుదలయ్యే అదనపు వేడి వాతావరణాన్ని మరింత వేడెక్కిస్తుంది. ఈ రెండు పరిణామాలు కలిసికట్టుగా పనిచేయడం వల్ల, రాబోయే 2027 సంవత్సరం రికార్డు స్థాయిలో అత్యంత ఉష్ణోగ్రతలు నమోదయ్యే సంవత్సరంగా మారే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఎల్ నినో అనేది పసిఫిక్ మహాసముద్రంలోని ఉష్ణోగ్రతలలో వచ్చే మార్పుల వల్ల ఏర్పడే సహజ సిద్ధమైన వాతావరణ చక్రం. అయితే దీని ప్రభావం కేవలం ఆ ప్రాంతానికే పరిమితం కాకుండా ప్రపంచవ్యాప్తంగా టెలికనెక్షన్ ప్రభావం చూపుతుంది.ఆస్ట్రేలియా, ఇండోనేషియా, ఆసియా–పసిఫిక్ ప్రాంతాల్లో తీవ్రమైన వర్షాభావం, కరువు పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉంది. దక్షిణ అమెరికాలోని పశ్చిమ తీర ప్రాంతాలు పెరూ, ఈక్వెడార్ వంటి దేశాలు భారీ వర్షాలు, ఆకస్మిక వరదలను ఎదుర్కొనే అవకాశం ఉంది.వాతావరణంలో వచ్చే ఈ తీవ్రమైన మార్పులు వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. ఆసియా, ఆస్ట్రేలియాలో వర్షపాతం తగ్గడం వల్ల గోధుమ, బియ్యం వంటి ప్రధాన పంటల దిగుబడిపై ప్రభావం పడే అవకాశం ఉంది. అలాగే సముద్ర ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల సముద్ర జీవగోళం, ముఖ్యంగా పగడపు దిబ్బలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. విపత్కర పరిస్థితులను దాటవేయడంలో పాలకుల ముందుచూపు, ప్రజల సహకారం రెండు చక్రాలలా పనిచేస్తాయి. కనీవినీ ఎరుగని ఈ నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం ఇప్పుడే కార్యాచరణ రూపొందించి, క్షేత్రస్థాయిలో కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలి. లేదంటే, రాబోయే వేసవిలో ప్రజాగ్రహం తుఫానులా మారి ప్రభుత్వాల కొలువులను కూల్చడం తథ్యం. కాలం దాటిపోకముందే అప్రమత్తమై, ప్రతి చుక్క నీటిని భద్రపరిచే దిశగా యుద్ధప్రాతిపదికన చర్యలు ప్రారంభించడమే పాలకుల ముందున్న ఏకైక కర్తవ్యం.

పబ్లిసిటీకి తప్ప ఎందుకూ పనికిరానిది!

ఈ పబ్లిసిటీ కూడా లోగడ ఇరాన్ యుద్ధం విషయంలో జరిగినటువంటిదే. భారత ప్రజాస్వామ్యానికి గల మూలాధారాల్లో ఒకటైన పౌరుల స్వేచ్ఛాయుత ఓటు హక్కుకు బుద్ధిపూర్వకంగా కలిగిస్తున్న భంగపాటుతో చెలరేగిన అశాంతికి పరిష్కారం కనుగొనని, లేదా కనుగొనదలచని మోదీ, యూరప్‌లో నాలుగేండ్లుగా సాగుతున్న యుద్ధానికి శాంతిసూత్రాలను కనుగొన్నారంటే నవ్వు సహజంగానే వస్తుంది. ఆయనకు పబ్లిసిటీ ఎంత ప్రాణప్రదమైనదో గుజరాత్ కాలం నాటి విషయం మనకు తెలియదుగాని, 2014 నుంచి జాతీయ స్థాయిలో మాత్రం విరామమెరుగక చూస్తూనే ఉన్నాం. ప్రధాని మోదీ ప్రచార ప్రణాళికలో ఒక పార్శ్వం దేశీయమైతే మరొకటి అంతర్జాతీయం. తన ప్రచారదుర్గంలో భాగంగా 'విశ్వగురు' అనే మాటను కూడా తమ మొదటి ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టారు. తన కోసం తన వందిమాగధులతో ఆ బిరుదు ఇప్పించుకున్నారు. ఏ దేశానికి పోయినా అక్కడి అత్యున్నత పౌరసత్కారాలు, పతకాలను మరే దేశాధినేత చేయని విధంగా ఇప్పించుకోవటం ఒక సంప్రదాయంగా మార్చుకున్నారని అంతర్జాతీయ మీడియా ఇటీవలనే కథనాలు రాసింది. హడావుడిగా తయారు చేయించటం వల్ల ఆ పతకాలూ పత్రాల్లో కొన్ని సందర్భాల్లో దొర్లిన తప్పులను కూడా ఎత్తిచూపింది. ప్రధాని మోదీ పబ్లిసిటీ కాంక్షకు ఇటువంటివన్నీ దృష్టాంతాలవుతున్నాయి. అటువంటి కోవలోకి వచ్చేదే రష్యా–ఉక్రెయిన్ శాంతిసూత్రం సంగతి. అయితే ఆయన అధికారులు ఒక జాగ్రత్త తీసుకున్నారు.

మోదీ సూత్రాలు అసలు యుద్ధ పరిష్కారానికి అనిగాక, యుద్ధం వల్ల తలెత్తిన తక్షణ సమస్యల నివారణకు అని పేర్కొన్నారు. ఇంతకూ ఆ సూత్రాలు ఏమిటి? ఒకటి, రెండు దేశాలు కూడా అవతలి పక్షపు మౌలిక సదుపాయాలపై దాడులు ఆపటం. రెండు, నిత్యావసరాల సరఫరాలకు ఆటంకం కలిగించకపోవటం. మూడు, నల్ల సముద్రం మీదుగా వాణిజ్య నౌకల రాకపోకలకు రక్షణ కల్పించటం. వాస్తవానికి వీటిలో ఏ ఒక్కటీ మోదీ ప్రభుత్వం కొత్తగా చేసిన ప్రతిపాదన కాదు. ఐక్యరాజ్య సమితి సహా వేర్వేరు వైపుల నుంచి లోగడ వచ్చినవే. వేర్వేరు పక్షాలు తరచు పునశ్చరిస్తున్నవే. ఈ మాట మోదీ విదేశాంగశాఖకు తెలియదనుకోలేము. అంతేకాదు. దిగ్బంధాన్ని ఎత్తివేయాలని, లేనట్టయితే అనేక దేశాలకు ఆహార ధాన్యం, ఎరువుల రవాణాలో తీవ్ర సమస్యలు ఎదురవుతున్నాయని ఐక్యరాజ్య సమితి, అమెరికా, ఆఫ్రికన్ దేశాలు చేసిన విజ్ఞప్తి దరిమిలా కొద్ది వారాలపాటు ఉభయపక్షాలు కొన్ని సడలింపులను ఇచ్చాయి కూడా. తర్వాత వెనుకటి పరిస్థితే ఏర్పడింది.

ఇటువంటి నేపథ్యమంతా ఉన్నందున ఈ తరహా శాంతి పథకాలను ముందుకు తేవటాన్ని మిగిలిన వారు మరచిపోయారు. ఇప్పుడు ఉన్నట్టుండి మోదీ ప్రభుత్వానికి గుర్తుకువచ్చింది. అందుకు కారణం పైన అనుకున్నట్టు ప్రస్తుతం భారతదేశంలో సాగుతున్న అశాంతి అనుకుంటే పొరపాటు ఉండకపోవచ్చు. కానీ ఈ ఎత్తుగడ పారగల అవకాశం లేదు. స్వదేశంలోని అశాంతి తీవ్రంగా మారుతున్నది. అందుకే కావచ్చు ఈ యుద్ధశాంతి వార్తలను మోదీ అనుకూల పత్రికలు కూడా సీరియస్‌గా తీసుకోలేదు.

శాంతి నెలకొనాలని, ఆ ప్రాంతం నుంచి సరఫరాలు సవ్యంగా సాగాలని కోరుకోవటంలో తప్పుపట్టవలసిందేమీ లేదు. రష్యా, ఉక్రెయిన్‌ల మధ్యగల నల్ల సముద్రం కీలకమైనది. రష్యా నుంచి చమురు తదితరాలు, ధాన్యం ఆ సముద్రం మీదుగా నిరంతరం రవాణా అవుతుండేవి. 2022 నుంచి సాగుతున్న యుద్ధం కారణంగా ముఖ్యంగా ఉక్రెయిన్ నుంచి ఈ రవాణాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సముద్రం మధ్యలో గల క్రిమియా దీవిని రష్యా ప్రస్తుత యుద్ధానికి ముందే 2014లో ఆక్రమించటం ఉక్రెయిన్‌కు మరింత సమస్య అయింది. ఈ పరిణామాల వల్ల సమస్యలను ఎదుర్కొంటున్న దేశాల్లో ఇండియా ఒకటి. కనుక, అసలు ఆ యుద్ధం ముగియాలని, లేదా కనీసం సరుకుల రవాణా సజావుగా సాగాలని కోరుకోవటం సహజం. ఇక్కడ సమస్య ఆ కోరికతో కాదు. కానీ, ఆ యుద్ధం ఎంత సంక్లిష్టమైనదో, రవాణా స్తంభనలు ఆ వ్యూహంలో ఎట్లా విడదీయరాని భాగంగా మారాయో తెలిసి కూడా ఇప్పుడు ఈ ప్రతిపాదనల కపటత్వమన్నది విమర్శించదగిన విషయమవుతున్నది.

మరొకటి కూడా ఉన్నది. అది మరింత ముఖ్యమైనది. రష్యా–ఉక్రెయిన్ యుద్ధమంటూ మొదలు కావటానికి కొన్ని మూల కారణాలున్నాయి. అవి తరచు చర్చకు వస్తున్నవే. సోవియెట్ యూనియన్, వార్సా సైనిక కూటమి 1991లో రద్దయిన తర్వాత, అమెరికా నాయకత్వాన ఉండిన నాటో సైనిక కూటమిని రద్దు చేయకపోవటమే గాక, ఆ కూటమిలోకి కొత్త దేశాలను చేర్చుకుంటూ రష్యా సరిహద్దుల వైపు విస్తరించటం మొదలుపెట్టారు. నాటో విస్తరణ ఉండదంటూ ఇచ్చిన మాటలు నిలబెట్టుకోలేదు. ఆ విధంగా విస్తరణలో ఉక్రెయిన్ వంతు వచ్చింది. అనగా రష్యాను పశ్చిమ దిశలో దిగ్బంధం చేయడమన్నమాట. అది తగదన్న రష్యా మాటను అమెరికా, యూరప్‌లు లెక్క చేయలేదు. ప్రధానంగా ఈ కారణం వల్లనే రష్యా ఆత్మరక్షణ కోసం 2014లో ఉక్రెయిన్ నుంచి క్రిమియాను స్వాధీనపరచుకున్న తర్వాత, 2022లో ఉక్రెయిన్‌పై దాడిని మొదలుపెట్టింది. ఈ వరుస క్రమాన్ని నిరుడు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సైతం గుర్తించి మాట్లాడటం గమనించదగ్గది.

భారత ప్రధాని ఈ మౌలిక విషయాలను గుర్తించకుండా, అందుకు పరిష్కారాలను చర్చించకుండా, పైపైన మెరుగుమాటలు మాట్లాడటం వల్ల ఉపయోగమేమిటి? తనకు ఎవరూ నమ్మని పబ్లిసిటీ తప్ప. పైగా ఇవన్నీ గతంలోనూ ఇతరుల ద్వారా ప్రతిపాదనకు వచ్చి విఫలమైనప్పుడు? సమస్య పరిష్కారానికి రష్యా ప్రతిపాదనలు ఏమిటి? ఉక్రెయిన్ కోరుకుంటే యూరోపియన్ యూనియన్‌లో చేరవచ్చు గానీ, నాటోలో చేరబోమని ప్రకటించాలి. ఆ మేరకు తమ రాజ్యాంగాన్ని సవరించాలి. వారిని చేర్చుకొనబోమని నాటో కూడా ప్రకటించాలి. ఉక్రెయిన్ తూర్పున రష్యా సరిహద్దుల్లో గల దోన్‌బాస్ ప్రాంతంలో అధిక సంఖ్యాకులైన రష్యన్ జాతీయులపై వివక్షలను ఆపివేసి, వారికి సముచిత స్థానాలు కల్పించాలి. భవిష్యత్తులో తమ రక్షణ కోసం దోన్‌బాస్ ప్రాంతాన్ని తమకు బఫర్‌జోన్‌గా వదలాలి. ఇవి ప్రధానం.

ఇందులో గమనించవలసింది దోన్‌బాస్ ఇప్పటికే సుమారు 80 శాతం గత నాలుగేండ్ల యుద్ధంలో రష్యా ఆధీనంలోకి వెళ్లిపోయింది. తక్కినది కూడా వదులుకుని రాజీ చేసుకోవాలని స్వయంగా ట్రంప్ ఒకటికి నాలుగుసార్లు ఉక్రెయిన్ ప్రధాని జెలెన్‌స్కీకి సూచించారు. అదేమాట ఈ నెల 10న కూడా అన్నారు. ఒక దశలో జెలెన్‌స్కీ సైతం అర్ధాంగీకారం తెలిపారు. తాము కూడా అదేమాట అన్న యూరోపియన్ నాయకులు అంతలోనే మాట మా ర్చారు. యుద్ధానికి సాయపడుతున్నారు.

ఆ విధంగా యుద్ధానికి లోతైన నేపథ్య కారణాలుండగా, ఆ సమస్య పరిష్కారానికి చిక్కుముళ్లు అనేకం ఉన్నాయి. అవి తేలనంతవరకు నల్ల సముద్ర ప్రాంతంలో, ఇతరత్రా కూడా ఉభయపక్షాల మధ్య యుద్ధం సాగుతూనే ఉంటుంది. సరకుల రవాణాకు ఆటంకాలు కల్పించటం కూడా యుద్ధ వ్యూహంలో భాగమే. అది ఉద్దేశపూర్వకంగా అనుసరిస్తున్న వ్యూహం. అటువంటి స్థితిలో మీరు ఆ వ్యూహాన్ని మానుకుని మాకు మాత్రం సరకుల రవాణా జరిగేటట్టు చూడమంటూ చెప్పే శాంతిసూత్రాలు నెరవేరేవేనా? అవి సొంత పబ్లిసిటీకి తప్ప ఎందుకూ ఉపయోగపడవు. ఇది ఇరాన్ యుద్ధంలో, ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్‌ల యుద్ధం గురించి ఏమీ మాట్లాడకుండా, హోర్ముజ్‌ను తెరవండి అంటూ ఇరాన్‌కు ప్రతిపాదించటం వంటిదే. మోదీ విశ్వగురుత్వం ఎంత అర్థరహితమైనదో అనేక ఇతర దృష్టాంతాలతోపాటు ఇది కూడా చెప్తున్నది.

హామీల అమలు కోసం 'సింగరేణి గర్జన'

అంటూ సింగరేణి ప్రాంత ప్రముఖ కవి దయానర్సింగ్ ఆలపించిన పాట సింగరేణి కార్మికుల జీవితాల్లోని అన్యాయాన్ని, ఆవేదనను కండ్లకు కట్టింది. దేశ సౌభాగ్యానికి వారు తమ రక్తాన్ని ధారపోసి, వెలుగులు పంచి, వారు మాత్రం చీకట్లలో మగ్గిపోతున్నారు. వివిధ రకాల అనారోగ్య సమస్యలను వారు ఎదుర్కొంటున్నా నేటి పాలకులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఉమ్మడి రాష్ట్రంలోని పరిస్థితులు మళ్లీ సింగరేణి బొగ్గు గనుల్లో నేడు ప్రతిధ్వనిస్తున్నాయి. తమ హక్కుల కోసం ఉద్యమించిన కార్మికులు గత ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఏడు డిమాండ్లతో కూడిన లేఖ రాయడం సింగరేణి వాడల్లో ప్రాధాన్యతను సంతరించుకున్నది. సింగరేణి కార్మికుల సంక్షేమానికి పలు కీలక నిర్ణయాలు తీసుకున్న కేసీఆర్ కార్మికుల పక్షపాతిగా వారి హృదయాల్లో స్థానం దక్కించుకున్నారు. 201415లో 21 శాతంగా ఉన్న లాభాల వాటాను 202223 నాటికి 32 శాతానికి పెంచారు. ఆ ఏడాది రూ.711 కోట్ల వాటాను అందించారు. కార్మికుల పదవీ విరమణ వయస్సు 58 ఏండ్ల నుంచి 61కు పెంచారు. మరణించిన కార్మికుల కుటుంబాలకు ఉపాధి కల్పించే విధానాన్ని రూపొందించారు.

ఉద్యోగుల వేతన ప్రయోజనాల కోసం తెలంగాణ ఇంక్రిమెంట్ అందించారు. అర్హులైన ఉద్యోగులకు రూ.10 లక్షల వరకు వడ్డీలేని గృహ రుణాలు, ఉద్యోగులు, రిటైర్డ్ కార్మికులకు మెరుగైన వైద్యం, కార్మికుల పిల్లల ఉన్నత విద్యకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందించారు. సింగరేణి సంస్థ కేవలం బొగ్గు ఉత్పత్తి చేసే సంస్త మాత్రమే కాదు, తెలంగాణ ఆర్థిక ప్రగతి రథచక్రం. వేలాది కార్మిక కుటుంబాలకు జీవనాధారం. తరతరాల శ్రమకు, శ్రమజీవుల త్యాగాలకు ప్రతీక. భూమి పొరల్లోకి దిగి, ప్రాణాలను పణంగా పెట్టి బొగ్గును వెలికితీసే కార్మికుల కష్టంతోనే విద్యుత్తు వెలుగులు విరజిమ్ముతున్నాయి. కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని ఎన్నికల హామీ ఇచ్చిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని తుంగలో తొక్కింది.

సింగరేణి కార్మికుల సొంతింటి కలను నిజం చేస్తామని, ప్రతి కార్మికుడికీ 250 గజాల స్థలం, రూ.20 లక్షల వడ్డీలేని రుణం అందించాలనే హామీ కల కలగానే మిగిలిపోయింది. వారసత్వ ఉద్యోగాలు కల్పిస్తామని, లాభాల్లో మెరుగైన వాటా ఇస్తామని చెప్పిన హామీలకు అతీగతీ లేదు. పెర్క్‌పై ఆదాయపు పన్నును కంపెనీ చెల్లించేలా చేస్తామని కాంగ్రెస్ నమ్మబలికింది. ఈ సమస్యను కూడా పరిష్కరించలేదు. కార్మికుల శ్రమను గుర్తించడంతో పాటు, లాభాల్లో న్యాయమైన వాటా కల్పించడం కూడా అంతే ముఖ్యం. 202324 ఆర్థిక సంవత్సరంలో రూ.4,701 కోట్ల నికర లాభం, 202425లో రూ.6,394 కోట్ల లాభం వచ్చినప్పటికీ బోనస్ చెల్లింపుల్లో కార్మికులకు తగిన న్యాయం జరుగలేదు. సంస్థ లాభాల్లో కార్మికులకు 36 శాతానికి పైగా వాటా చెల్లించాలని, వాస్తవ లాభాల ఆధారంగా బోనస్ నిర్ణయించాలని కార్మికలోకం కోరుకుంటున్నది. సింగరేణి కార్మికులకు ఏటా దసరా సందర్భంగా బోనస్ ప్రకటించడం ఆనవాయితీ. ఈ ఏడాది కూడా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బోనస్‌ను ప్రకటించినప్పటికీ, నిరుడితో పోలిస్తే బోనస్ భారీగా తగ్గింది. దీంతో కార్మికులు తీవ్ర అసహనంతో ఉన్నారు. నిరుడు ఒక్కో కార్మికుడికి రూ.1,95,610 బోనస్ ప్రకటించగా, ఈ ఏడాది రూ.1,53,912 మాత్ర మే ప్రకటించారు. కార్మికుల శ్రమ పట్ల కాంగ్రెస్ సర్కార్‌కు ఏపాటి గౌరవం ఉన్నదో దీనిని బట్టి అర్థమవుతున్నది. కార్మికుల కుటుంబాలకు వారసత్వ ఉద్యోగాలు ఉపాధి కాదు, కుటుంబ భద్రతకు భరోసా. అనారోగ్యంతో విధులు నిర్వహించలేని కార్మికుల విషయంలో యాజమాన్యం మెడికల్ బోర్డులను సకాలంలో నిర్వహించి, నిబంధనల ప్రకారం అర్హులకు వారసత్వ ఉద్యోగాలు కల్పించాలి. మెడికల్ బోర్డుల కోసం ఎదురుచూస్తున్న 2,500 మందికి పైగా కార్మికులు సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు. సింగరేణి సంస్థకు రాష్ట్ర విద్యుత్తు సంస్థల నుంచి సుమారు రూ.60 వేల కోట్ల బకాయిలు రావాల్సి ఉన్నది. ఈ మొత్తాలు పెండింగ్‌లో ఉండటం సింగరేణి ఆర్థిక కార్యకలాపాలపై ప్రభావం చూపుతున్నది. కార్మికుల భద్రత, సంక్షేమానికి అవసరమైన నిధులు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. సింగరేణి తెలంగాణ ప్రజల ఆస్తి. దశాబ్దాలుగా కార్మికుల శ్రమతో ఎదిగిన ఈ సంస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉన్నది. కానీ, ప్రస్తుతం ప్రభుత్వం సింగరేణిని ప్రైవేటీకరించే యత్నాలు చేస్తున్నది. తెలంగాణకు మకుటాయమైన సింగరేణిని ప్రైవేటుపరం కాకుండా రక్షించుకోవాలి. అందుకోసం తెలంగాణ ప్రజలంతా పోరాడాలి. 'పోరాడితే పోయేదేమీ లేదు..బానిస సంకెళ్లు తప్ప' అనే నినాదాన్ని అందుకుని కార్మికలోకం సింగరేణి యాజమాన్యం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మికులు నేడు గోదావరిఖని సింగరేణి స్టేడియం లో 'సింగరేణి కార్మిక గర్జన' నిర్వహించబోతున్నారు. నల్లసూర్యులకు జరిగిన అన్యాయానికి వ్యతిరేకంగా కార్మికుల పక్షాన గొంతెత్తేందుకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఈ సభకు రానున్నారు. కార్మికులను దగా చేస్తున్న కాంగ్రెస్ దోపిడీ పాలనపై సమరభేరి మోగించనున్నారు. ప్రభుత్వం మొద్దునిద్ర వీడి సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని కార్మికులు, ఉద్యోగుల హెచ్చరిస్తున్నారు.

ప్రపంచకప్ జట్టులో కోహ్లీ, రోహిత్.. బీసీసీఐ రెండు కండిషన్లు

- ఆటగాళ్ల ఎంపికలో వయసు కంటే ఫిట్‌నెస్, ప్రదర్శనే ముఖ్యమన్న బీసీసీఐ అధ్యక్షుడు
- తుది నిర్ణయం సెలెక్టర్లు, కోచ్‌లదేనని స్పష్టీకరణ
- గిల్‌కు సీనియర్ల అనుభవం ఉపయోగపడుతుందన్న మన్హాస్
- బౌలింగ్ బాధ్యతల్లో బుమ్రా కీలకంగా మారగలడని వ్యాఖ్య
- ప్రపంచకప్ విజయానికి బౌలింగ్, ఫీల్డింగ్ కీలకమని కైఫ్ స్పష్టీకరణ

2027 వన్డే ప్రపంచకప్‌లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఆడతారా? వయసు మీద పడుతున్న నేపథ్యంలో ఈ ఇద్దరు సీనియర్ల ఎంపికపై కొంతకాలంగా చర్చ సాగుతోంది. అయితే, వయసు ఒక్కటే ఆటగాడి ఎంపికకు ప్రాతిపదిక కాకూడదని బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్ స్పష్టం చేశారు. ఫిట్‌నెస్, ప్రదర్శనే కీలకమని పేర్కొన్నారు. వచ్చే ఏడాది దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా వేదికలుగా ప్రపంచకప్ జరగనున్న విషయం తెలిసిందే.

ఫిట్‌నెస్, ప్రదర్శనకే ప్రాధాన్యం

ప్రపంచకప్ జట్టు ఎంపికపై బీసీసీఐ నేరుగా వ్యాఖ్యానించలేదని మన్హాస్ తెలిపారు. తుది నిర్ణయం సెలెక్టర్లు, కోచ్‌లదేనని చెప్పారు. అయితే, తన అభిప్రాయం ప్రకారం ఆటగాడి ఫిట్‌నెస్, మైదానంలో ప్రదర్శనే ఎంపికకు ప్రామాణికాలని స్పష్టం చేశారు. జట్టు కోసం ఆడుతూ విజయాలు అందించే సత్తా ఉంటే వయసును అడ్డంకిగా చూడకూడదని అభిప్రాయపడ్డారు.

గిల్‌కు సీనియర్ల అండ

వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు కోహ్లీ, రోహిత్, హార్దిక్ పాండ్యా వంటి అనుభవజ్ఞుల సహకారం ఎంతో ఉపయోగపడుతుందని మన్హాస్ అన్నారు. జస్‌ప్రీత్ బుమ్రా

వంటి ఆటగాళ్లు బౌలింగ్ విభాగానికి నాయకత్వం వహించగలరని పేర్కొన్నారు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ బాధ్యతలను సమర్థంగా పంచుకోవడం జట్టుకు మేలు చేస్తుందని చెప్పారు. ఒత్తిడిలో కీలక సందర్భాల్లో సత్తా చాటిన ఆటగాళ్లు జట్టులో ఉండటం మంచి కలయిక అని అభిప్రాయపడ్డారు.

బౌలింగ్, ఫీల్డింగే కీలకం: కైఫ్

మాజీ భారత బ్యాటర్ మహమ్మద్ కైఫ్ సైతం ప్రపంచకప్‌పై తన అభిప్రాయాలను వెల్లడించారు. దక్షిణాఫ్రికాలో పిచ్‌లు గతంతో పోలిస్తే బ్యాటింగ్‌కు అనుకూలంగా మారాయని చెప్పారు. ఈ నేపథ్యంలో బౌలింగ్ విభాగం నాణ్యతే విజయాన్ని నిర్ణయిస్తుందని పేర్కొన్నారు. భారత్ ప్రపంచకప్ గెలవాలంటే బౌలింగ్, ఫీల్డింగ్ విభాగాలను పటిష్ఠం చేసుకోవాలని సూచించారు. కోహ్లీ, రోహిత్ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు.

ఆస్ట్రేలియా చేతిలో సౌతాఫ్రికా ఓటమి.. WTC ఫైనల్ రేసులో భారత్‌కు కలిసొచ్చే అంశాలివే!

దక్షిణాఫ్రికా పర్యటనను ఆస్ట్రేలియా జట్టు అద్భుత విజయంతో ప్రారంభించింది. డర్బన్ వేదికగా కింగ్స్‌మీడ్ మైదానంలో (2026 అక్టోబర్ 13, మంగళవారం) ముగిసిన తొలి టెస్టులో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది. మాట్ రెన్‌షా సెంచరీతో పాటు హాఫ్ సెంచరీతో అదరగొట్టగా.. స్టార్ పేసర్ జోష్ హాజిల్‌వుడ్ ఏకంగా 6 వికెట్ల హాల్‌తో చెలరేగి సౌతాఫ్రికా పతనాన్ని శాసించాడు. ఈ విజయంతో ఆస్ట్రేలియా ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (WTC 2025-27) పట్టికలో తన అగ్రస్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకుంది.

ఆస్ట్రేలియా విజయం భారత్‌కు కలిసొచ్చేనా?:

డర్బన్ టెస్టులో సౌతాఫ్రికా ఓటమితో టీమిండియా శిబిరంలో కొంత ఊరట లభించింది. ప్రొటీస్ జట్టు ఓడిపోవడంతో వారి విజయాల శాతం (PCT) దెబ్బతిని 60 శాతానికి పడిపోయింది. సొంతగడ్డపై ప్రోటీస్ తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో ఎదురైన పరాజయంతో భారత్ కష్టాల్లో పడిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఔజ ఫైనల్ రేసులో నిలవాలంటే టీమిండియాకు ప్రతీ మ్యాచ్ ఎంతో కీలకం కానుంది. చిన్న పొరపాటు జరిగినా ఫైనల్ వెళ్లే అవకాశాలు గల్లంతయ్యే ప్రమాదం ఉంది.

భారత్ ఆడే నెక్ట్స్ మ్యాచ్‌లు:

ప్రస్తుత డబ్ల్యూటీసీ సైకిల్‌లో టీమిండియా ఇంకా 7 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది.

న్యూజిలాండ్‌తో వారి గడ్డపై 2 టెస్టులు

బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో స్వదేశంలో 5 టెస్టులు

కొలంబోలో మ్యాచ్‌ను డ్రా చేసుకున్న శుభ్?మన్ గిల్ నేతృత్వంలోని భారత్.. ఇకపై జరిగే ప్రతి మ్యాచ్‌లోనూ విజయం సాధించడంపై దృష్టి పెట్టాలి.. ఒకవేళ ఇండియా తన తదుపరి సిరీస్‌లలో న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలపై విజయాలు సాధిస్తే.. డైరెక్టుగా టాప్-2లోకి దూసుకెళ్లే అవకాశం ఉంది.

ఆస్ట్రేలియా: ప్యాట్ కమ్మిన్స్ సేన 11 మ్యాచ్‌లలో 108 పాయింట్లతో, 81.82 శాతంతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

న్యూజిలాండ్: 72.22 శాతంతో రెండో స్థానంలో ఉంది.

భారత్: ప్రస్తుతం 51.52 శాతంతో ఐదో స్థానంలో ఉంది.

సౌతాఫ్రికా తాజా ఓటమితో 60 శాతానికి పడిపోయింది. సౌతాఫ్రికాకు ఆస్ట్రేలియాతో మరో 2 టెస్టులు, అలాగే బంగ్లాదేశ్, ఇంగ్లండ్‌లతో సిరీస్‌లు మిగిలి ఉన్నాయి. బంగ్లాదేశ్ కూడా రేసులో ఉండటంతో డబ్ల్యూటీసీ ఫైనల్ పోరు రసవత్తరంగా మారింది.

ఉప్పల్‌లో ఇక ఫ్లాట్ పిచ్ కాదు: విండీస్‌ను ఢీ కొట్టేందుకు బిగ్ ప్లాన్: తిలక్ వర్మ కామెంట్స్ వైరల్

హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం (ఉప్పల్) వేదికగా వెస్టిండీస్‌తో రేపు (అక్టోబర్ 14, 2026, బుధవారం) జరగనున్న నాలుగో టీ20 మ్యాచ్‌కు ముందు టీమిండియా స్టార్ మిడిల్ ఆర్డర్ బ్యాటర్, లోకల్ బాయ్ తిలక్ వర్మ (౧ఆశ్రీ౧ఽ ఝతీఝ) విలేకరుల సమావేశంలో మాట్లాడాడు. సొంతగడ్డపై మ్యాచ్ ఆడటం, పిచ్ పరిస్థితులు, తన బ్యాటింగ్ స్థానం, మూడో టీ20లో జరిగిన విచిత్రమైన రనౌట్ ఘటనపై తిలక్ పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు.

పిచ్ ఎలా స్పందిస్తుందో చూడాలి:

ఉప్పల్ గ్రౌండ్‌లో సాధారణంగా ఫ్లాట్ వికెట్ ఉంటుందని, అయితే ఈసారి పిచ్ స్వభావాన్ని మార్చారని ప్రచారం జరుగుతోందని తిలక్ వర్మ తెలిపాడు. కానీ ఈసారి పిచ్‌లో మార్పులు చేశామని చెబుతున్నారు. రేపటి మ్యాచ్‌లో పిచ్ ఎలా ప్రవర్తిస్తుందో చూడాల్సి ఉంది. ప్రస్తుతం మేం బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ ఎంతో అగ్రెసివ్‌గా ఆడుతున్నాం.. నాకు, ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ, నితీష్ కుమార్ రెడ్డిలకు హైదరాబాద్ ఉప్పల్ మైదానంలో ఎన్నో (ఐపీఎల్ సన్‌రైజర్స్ అనుభవం) మ్యాచుల ఆడాం.. ఇది ఖచ్చితంగా మా టీమ్‌కు చాలా ప్లస్ అవుతుందని స్పష్టం చేశాడు.

ఆ స్థానంలో బ్యాటింగ్ చేయాలని ఉంది:

తన బ్యాటింగ్ పొజిషన్ గురించి తిలక్ వర్మ మరోసారి క్లారిటీ ఇచ్చాడు. నాకు వ్యక్తిగతంగా నెంబర్ 3 పొజిషన్‌లో బ్యాటింగ్ చేయడం చాలా ఇష్టం.. కానీ ప్రస్తుతం జట్టుకు మిడిల్ ఆర్డర్‌లో నా అవసరం ఉంది. అందుకే టీమ్ మేనేజ్‌మెంట్ ఆదేశాల మేరకు మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు వస్తున్నాను అని తెలిపాడు.

మూడో టీ20లో దురదృష్టకర రనౌట్:

ఇండోర్‌లో జరిగిన మూడో టీ20లో తాను రనౌట్ అయిన తీరుపై తిలక్ వర్మ స్పందిస్తూ.. గత మ్యాచ్‌లో నేను అలా రనౌట్ అవ్వడం నిజంగా దురదృష్టకరం. నేను కొట్టిన షాట్ బౌండరీకి వెళ్లిపోయిందని అనుకున్నాను.. మైదానంలో ఉన్న హోర్డింగ్ ఫ్లాష్ కావడం వల్ల బాల్ ఫోర్ వెళ్ళిందేమో అని పొరబడ్డాను అని విచారం వ్యక్తం చేశాడు. ఈ అనుభవం నుంచి ఒక పాఠం నేర్చుకున్నాను. ఇక నుంచి ఆన్-ఫీల్డ్ అంపైర్ అధికారికంగా ఫోర్ (ఖీశీబతీ) సిగ్నల్ ఇచ్చే వరకు రన్ తీస్తూనే ఉంటాను అని నవ్వుతూ చెప్పుకొచ్చాడు.

వెస్టిండీస్‌తో పోరుపై పర్ఫెక్ట్ ప్లానింగ్:

ప్రత్యర్థి వెస్టిండీస్ జట్టు ప్రమాదకరమైనదని తిలక్ వర్మ వ్యాఖ్యానించాడు. టీ20 క్రికెట్‌లో విండీస్ చాలా బలమైన జట్టు.. వారి టీమ్‌లో చివరి ప్లేయర్ వరకు హార్డ్ హిట్టింగ్ చేయగల సామర్థ్యం ఉంది.. కాబట్టి కరేబియన్ జట్టుని తక్కువ అంచనా వేయకుండా పర్ఫెక్ట్ ప్లాన్‌తో మైదానంలోకి

తెలుగు ఇండస్ట్రీ లో ఈ జనరేషన్ 'టార్చ్ బేరర్లు వీళ్లే?

తెలుగు సినిమా ఇండస్ట్రీ కొత్త పుంతలు తొక్కుతూ ముందుకు సాగుతుంది. సినిమాలను తీయడం ఒక ఆర్ట్. అనుకున్నది అనుకున్నట్టుగా విజువలైజ్ చేసి విజయం సాధించిన దర్శకుడికి దక్కే గౌరవం ప్రత్యేకమైనది. ట్రెండ్ సెట్ చేసిన దర్శకుడిని అనుకరిస్తూ కొంతమంది డైరెక్టర్స్ అదే బాటలో నడుస్తుంటారు. ఒక రంగంలో వైవిధ్యాన్ని ప్రదర్శిస్తూ, ఫ్రెష్ థాట్ ని ముందుకు తీసుకెళ్లే వాళ్ళని 'టార్చ్ బేరర్' అంటారు...'అరవింద సమేత' మూవీలో చెప్పినట్టుగా ప్రతి 30 సంవత్సరాలకు ఒకసారి బతుకు తాలుకు ఆలోచనలు మారుతుంటాయి. అలాగే సినిమా ఇండస్ట్రీలో కొన్ని సంవత్సరాలకు ఒకసారి సినిమాలు తీసే దర్శకుల ఆలోచన శైలి మారుతుంది. అలాగే సినిమాలు చూసే ప్రేక్షకుడి దృష్టి మారుతుంది. డిఫరెంట్ సబ్జెక్టులతో వచ్చే మూవీస్ ని ప్రేక్షకులు ఆదరిస్తూ ఉంటారు. ప్రస్తుతం ఈ జనరేషన్ లో తెలుగు సినిమా ఇండస్ట్రీని ముందుకు తీసుకెళ్లే దర్శకులలో ముగ్గురుని 'టార్చ్ బేరర్లు' గా చెప్పుకోవచ్చు వాళ్ళెవరంటే.

రాజమౌళి

వైవిధ్యమైన కథాంశాలను ఎంచుకుంటూ ఎమోషనల్ సన్నివేశాలను ప్రేక్షకుల హృదయాలకు హత్తుకునేలా తెరక్కించడం లో రాజమౌళి సిద్ధహస్తుడు. వివిఎఫ్ఎక్స్ కి ప్రాధాన్యమున్న సినిమాలను తీయడం మనవల్ల కాదని భ్రమ పడిన వాళ్లందరికీ షాకిస్తూ హాలీవుడ్ ఇండస్ట్రీని మెప్పించేలా సినిమాలను తీసి సక్సెస్ లను సాధించాడు. సినిమా సినిమాకు తన పరిధిని విస్తరించుకుంటూ ప్రస్తుతం పాన్ వరల్డ్ స్థాయికి చేరుకున్నాడు. ఒకప్పుడు తెలుగు సినిమా ఇండస్ట్రీని పక్క ఇండస్ట్రీ వాళ్లే పట్టించుకునే వారు కాదు. అలాంటిది ఇప్పుడు ప్రపంచ స్థాయి దర్శకులు సైతం మన గురించి మాట్లాడుకుంటున్నారు అంటే అది రాజమౌళి వల్లే సాధ్యమైంది...

సుకుమార్

మూస ధోరణిలో వెళ్తున్న సినిమాలకు స్వస్తి చెప్పి డిఫరెంట్ కథలను ట్రై చేసి, ప్రేక్షకుడి దృష్టి మార్చేసిన దర్శకుడు సుకుమార్...ఆడియన్స్ అభిరుచి కి అనుగుణంగా సినిమాలను చేస్తూ, కథల విషయంలో చాలా కేర్ తీసుకొని, స్క్రీన్ ప్లే ని అత్యుత్తమంగా ప్రజెంట్ చేశాడు. సుకుమార్ చేసిన ప్రయోగాలు కొన్ని విఫలమై ఉండొచ్చు. కానీ సినిమాను మాత్రం కొత్తగా ప్రజెంట్ చేయడంలో ఆయన ఎప్పుడు ఫెయిల్ అవ్వలేదు...

సందీప్ రెడ్డి వంగ

'అర్జున్ రెడ్డి' సినిమాతో ప్రేక్షకుడి ఆలోచన ధోరణిని మార్చేసిన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా... బోల్డ్ కంటెంట్ తో సినిమాని చేసి నెక్స్ట్ లెవెల్ సక్సెస్ ను సాధించవచ్చని ప్రూవ్ చేశాడు... సినిమా మ్యూజిక్, నేపథ్య సంగీతం, సౌండ్ ఎఫెక్ట్స్ ను కొత్తగా ప్రజెంట్ చేసిన దర్శకుడు సందీప్... అర్జున్ రెడ్డి, అనిమల్ రెండు సినిమాలతో ప్రేక్షకుల దృష్టి కోణాన్ని మార్చేశాడు. హీరో అంటే రాముడు మంచి బాలుడు గా ఉండాలని అలా ఉంటేనే ప్రేక్షకులు ఆదరిస్తారని నమ్మే వాళ్ల నమ్మకాన్ని పటాపంచలు చేశాడు. హీరో అంటే సాధారణ మనిషి మాత్రమే. ఆయనలో పాజిటివ్ లతో పాటు నెగెటివిటీస్ కూడా ఉంటాయని చూపించాడు. అందుకే సందీప్ సైతం టార్చ్ బేరర్ గా నిలిచాడు...

ఈ ముగ్గురు దర్శకులు హిట్ సినిమాలను ఇస్తూనే తర్వాతి తరంలో వచ్చే మేకర్స్ కి ధైర్యాన్ని ఇచ్చారు. అందుకే వీళ్లు నిజమైన 'టార్చ్ బేరర్లు' అయ్యారు...

Edited Printed Published & Owned by Embeti Kameswari. And Printed at VSR Publishers and Printers, #1-176, Vakadu Village and Post, Vakadu Mandal, Tirupati District, Andhra pradesh. Published at VSR Publications, 1-176, Vakadu Village and Post, Vakadu Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR Embeti Kameswari, PRGI. NO. APTEL/26/A2367